## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:67 | volume: 1, Issue:67 | శనివారం 04 అక్టోబర్ 2025 పేజీలు : 9 వెల : 3.00


## కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు కీలకం: కిషన్‌రెడ్డి...

-ప్రతి శాఖ అనేక రిఫార్మ్స్ తీసుకువస్తోంది...

-వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి ఆలోచిస్తున్నారు...

- కాలం చెల్లిన చట్టాలను ప్రధాని మోదీ రద్దు చేశారు: ఎంపీ లక్ష్మణ్...

- న్యాయవాదులకు భద్రత కల్పించే చట్టాలు రావాలి : రాంచందర్ రావు...



హైదరాబాద్ : కేంద్ర ప్రభుత్వానికి వచ్చే మూడేళ్లు చాలా కీలకమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతి శాఖ అనేక రిఫార్మ్స్ తీసుకువస్తోందని చెప్పుకొచ్చారు. కొత్త సమస్యలు వచ్చే అవకాశం ఉందని... వాటిని సమర్థవంతంగా ఎదుర్కొవాలని సూచించారు. బ్రిటిష్ చట్టాలు ఇప్పటికీ అమలు అవుతున్నాయని తెలిపారు. వర్తమాన ప్రజల ఆలోచనలకు అనుగుణంగా చట్టాలు తేవాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆలోచిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇవాళ(శుక్రవారం) హైదరాబాద్‌లోని బీజేపీ స్టేట్ ఆఫీస్‌లో ఆ పార్టీ స్టేట్ లీగల్ సెల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో బీజేపీ తెలంగాణ చీఫ్ రాంచందర్ రావు, ఎంపీలు కే.లక్ష్మణ్, రఘునందన్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. అర్జున్ రామ్ మేఘవాల్ ఐఏఎస్‌గా ఉన్నప్పటికీ రాజీనామా చేసి కేంద్ర మంత్రి స్థాయికి ఎదిగారని ప్రశంసించారు. బీజేపీ శ్రేణులు కేంద్ర ప్రభుత్వ ఇమేజ్ పెంచే ప్రయత్నం చేయాలని దిశానిర్దేశం చేశారు. కేంద్రం పాలసీలకు అనుగుణంగా కోర్టుల్లో మనం వాదిస్తామనేది చాలా కీలకమని తెలిపారు. రానున్న మూడేళ్లు మోదీ ప్రభుత్వానికి చాలా కీలకమని ఉద్ఘాటించారు. అందుకు ప్రత్యేకమైన శిక్షణ తరగతులు నిర్వహించాలని మార్గనిర్దేశం చేశారు. కేంద్ర ప్రభుత్వ స్టాండ్ బలంగా వినిపించేందుకు ఎఫర్ట్ పెట్టాలని సూచించారు. తెలంగాణలో అధికారంలోకి బీజేపీ రావాలి అంటే అందరం కలసి కట్టుగా పని చేయాలని దిశానిర్దేశం చేశారు కిషన్‌రెడ్డి.

## దామోదర్ రెడ్డి భౌతికకాయానికి
# రేవంత్ రెడ్డి నివాళి



మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి భౌతికకాయానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ రెండు రోజుల క్రితం దామోదర్ రెడ్డి మృతి చెందారు. ఈరోజు ప్రజల సందర్శనార్థం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భౌతికకాయాన్ని ఉంచారు. రేవంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు నివాళు లర్పించారు. దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులను ముఖ్యమంత్రి పరామర్శించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రైతు కమిషన్ ఛైర్మన్ కోదండరెడ్డి కూడా నివాళులర్పించారు. కోదండరెడ్డి మాట్లాడుతూ, దామోదర్ రెడ్డి, తాను ఒకేసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై అసెంబ్లీలో అడుగు పెట్టామని అన్నారు. ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఆయనకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్నాయని, కోలుకుని తిరిగి పార్టీలో క్రియాశీలకంగా ఉంటారని తాము భావించామని అన్నారు. ఆయన మృతి నల్గొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటు అని అన్నారు.


## ఉగ్రవాదంపై విజయానికి ప్రతీక
# ఆపరేషన్ సిందూర్



- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ...

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ సాయుధ దళాలు చేపట్టిన ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాద రావణుడిపై నిర్ణయాత్మక విజయానికి ప్రతీకని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అభివర్ణించారు. మానవత్వంపై ఉగ్రవాదం దాడి చేసినప్పుడు.. దానిని ఎదుర్కొవాల్సి ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు. గురువారం నాడు దేశ రాజధాని న్యూఢిల్లీలో ఎర్రకోట మాధవదాస్ పార్క్‌లో జరిగిన దసరా వేడుకలకు ఆమె హాజరయ్యారు. ఆపరేషన్ సిందూర్.. ఉగ్రవాద రావణుడిపై జరిపిన విజయమని ముర్ము పేర్కొన్నారు. ఆ క్రమంలో మన దేశ సైనికులకు వందనం చేస్తున్నామని స్పష్టం చేశారు. చెడుపై మంచి, అహంకారంపై వినయం, ద్వేషంపై ప్రేమకు ప్రతీకగా ఈ దసరా పండగ నిలుస్తుందని చెప్పారు. ఎర్రకోటలోని మాధవదాస్ పార్క్‌లో నిర్వహించిన ఈ దసరా వేడుకలను రామ్‌లీలా కమిటీ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విల్లు ఎక్కుపెట్టగానే రావణ దహన కార్యక్రమం ప్రారంభమైంది.

## ఏడాదిన్నరలోపే గ్రూప్ 1, 2 నియామకాలు




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యూహాత్మకంగా కేవలం ఏడాదిన్నరలోపే గ్రూప్ 1, 2 పోస్టుల భర్తీ ప్రక్రియను పూర్తి చేసింది. టీజీపీఎస్సీ వ్యూహాత్మకంగా ముందుకెళ్లి వేగంగా నియామకాలను పూర్తి చేసింది. ఈ పోస్టులకు 1:1 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేపట్టడంతోపాటు గ్రూప్-1లో తొలిసారి అభ్యర్థులు పొందిన మార్కులను వ్యక్తిగత లాగిన్‌లో అందుబాటులో ఉంచింది. పైగా రీకౌంటింగ్‌కు కూడా అవకాశం ఇచ్చింది. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత పూర్తి చేసిన తొలి గ్రూప్ పోస్టులు కూడా ఇవే కావడం విశేషం. ఉమ్మడి రాష్ట్రంలో 2011లో నోటిఫికేషన్ వెలువడింది. అప్పట్లో ఈ నియామక ప్రక్రియ సుదీర్ఘంగా కొనసాగి 2017లో ముగిసింది. దాదాపు ఆరున్నరేళ్లకుపైగా నియామక ప్రక్రియ కొనసాగింది. అప్పట్లో కూడా న్యాయవివాదాల కారణంగా 2 సార్లు రాతపరీక్షలు జరిగాయి. ఇందులో తెలంగాణలో121 మంది ఎంపికయ్యారు. 2024 ఫిబ్రవరిలో 563 పోస్టులతో టీజీపీఎస్సీ గ్రూప్ 1 నోటిఫికేషన్ ఇచ్చింది. ఇంత పెద్ద స్థాయిలో గ్రూప్ 1 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వడం కూడా ఇదే తొలిసారి. ఆ తర్వాత 4 నెలల్లోనే అంటే జూన్ 9న ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించి, జులై 7న ఫలితాలు వెల్లడించింది. ప్రిలిమ్స్‌లో 31,382 మంది అర్హత సాధించడంతో వారందరికీ మెయిన్స్ పరీక్షలు 2024 అక్టోబరు 21 నుంచి 27 వరకు పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షలో అభ్యర్థుల మార్కులను ఈ ఏడాది మార్చి 10న వెల్లడించింది. అనంతరం 1:1 నిష్పత్తిలో ధ్రువీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేసింది. తుది ఫలితాలు వెల్లడించే సమయానికి న్యాయవివాదాలు చుట్టుముట్టాయి. దీంతో సెప్టెంబర్ నెలాఖరులో గ్రూప్ 1 తుది ఫలితాలు వెలువడ్డాయి. కేవలం 19 నెలల్లో ఈ నియామకాలు పూర్తి చేయడాన్ని టీజీపీఎస్సీ రికార్డుగా పేర్కొంది. అలాగే గ్రూప్ 2 తుది ఫలితాలను కూడా టీజీపీఎస్సీ వేగంగా ప్రకటించింది. రాతపరీక్ష జరిగిన ఏడాదిలోగా తుది ఫలితాలు వెల్లడయ్యాయి. గతంలో గ్రూప్ 2 తుది ఫలితాలు వెల్లడించడానికి మూడేళ్లు పట్టింది.

# ఫుల్ కిక్కే కిక్కు..
## రికార్డ్ స్థాయిలో మద్యం అమ్మకాలు



హైదరాబాద్ : దసరా పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30, అక్టోబర్ ఒకటవ తేదీల్లో మందు బాబులు భారీగా మద్యం కొనుగోలు చేశారు. ఈ రెండు రోజుల్లో దాదాపు రూ.419 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ 30న రూ.333 కోట్ల మద్యాన్ని మందుబాబులు కొనుగోలు చేశారని ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. అక్టోబర్ ఒకటో తేదీన రూ.86 కోట్ల మద్యం సేల్స్ జరిగినట్లు అధికారులు వెల్లడించారు. సాధారణ రోజులతో పోలిస్తే సెప్టెంబర్ 26 నుంచి మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి. అయితే అక్టోబర్ 2న గాంధీ జయంతి సందర్భంగా మద్యం అమ్మకాలతోపాటు మాంసం దుకాణాలు కూడా బంద్ అయ్యాయి. దీని ఎఫెక్ట్ దసరా పండుగపై పడింది. అక్టోబర్ 2న గాంధీ జయంతితోపాటు దసరా పండుగ కూడా వచ్చింది. ఆ రోజు మద్యం షాపులు బంద్ నేపథ్యంలో ఒకరోజు ముందుగానే అంటే అక్టోబర్ 1వ తేదీనే వైన్ షాపుల వద్ద రద్దీ పెరిగింది. వైన్ షాపులు, లిక్కర్ మార్ట్ ముందు మందుబాబులు క్యూ కట్టిన పరిస్థితి. ఈ క్రమంలో దసరా, అక్టోబర్ 2 ఒకేరోజు వచ్చినప్పటికీ అంతకు ముందు రోజు భారీగా మద్యం విక్రయాలు జరిగాయిని ఎక్సైజ్ శాఖ వెల్లడించింది.


## డ్రగ్స్‌పై ఉక్కుపాదం..




- ప్రధానంగా హైదరాబాద్‌లో డ్రగ్స్ గ్యాంగుల ఆటకట్టిస్తున్నారు పోలీసులు...

హైదరాబాద్ : డ్రగ్స్‌పై తెలంగాణ పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రధానంగా హైదరాబాద్‌లో డ్రగ్స్ గ్యాంగుల ఆటకట్టిస్తున్నారు పోలీసులు. నైజీరియా నుంచి డ్రగ్స్ తీసుకువచ్చి హైదరాబాద్‌లో సప్లై చేస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొన్నిరోజుల క్రితం గ్రిండర్ అనే గే డేటింగ్ యాప్ ద్వారా నైజీరియాకు చెందిన వ్యక్తి జియోఫ్రీ.. హైదరాబాద్‌లో డ్రగ్స్ సప్లై చేశాడు. అయితే, ఆ వ్యక్తి కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు. భాగ్యనగరానికి డ్రగ్స్ ఎక్కడి నుంచి తీసుకువస్తున్నాడు.. ఎవరెవరికి ఇస్తున్నాడనే సమాచారాన్ని తెలుసుకున్నారు. ఇందుకోసం ప్రత్యేక పోలీసు టీమ్ ను ఏర్పాటు చేశారు ఉన్నతాధికారులు. అనంతరం నిందితుడిని పట్టుకుని ఆట కట్టించారు హైదరాబాద్ పోలీసులు. అయితే, సదరు వ్యక్తి 2019లో ఫేక్ పాస్‌పోర్ట్‌తో ఐవరీ కోస్ట్ నుంచి నేపాల్‌లోకి ప్రవేశించాడు. అక్కడి నుంచి ఇండియాకు వచ్చాడు. ఢిల్లీ నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్, బెంగుళూరులో సప్లై చేస్తున్నాడు సదరు నైజీరియన్. ఈ క్రమంలో ఆ వ్యక్తిని పట్టుకున్న పోలీసులు హైదరాబాద్ నుంచి తన సొంత దేశమైనా నైజీరియాకు పంపించారు. డ్రగ్స్ అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ జోలికెళ్లి విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హైదరాబాద్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## పెరిగిన ఆధార్ అప్‌డేట్ సర్వీస్ ఛార్జెస్





నేటి సమాజంలో ఆధార్ కార్డు వినియోగం ఎంత కీలకంగా మారిందో ప్రతి ఒక్కరికీ తెలుసు. సిమ్ కార్డు కొనుగోలు మొదలు బ్యాంకు ఖాతాలు తెరవడం, వాహనాలు, ఇండ్లు, భూముల క్రయ విక్రయాలు.. ప్రభుత్వ పథకాలు, విద్యార్థులకు స్కాలర్‌షిప్ వంటి వాటికి అధార్ తప్పనిసరి అయ్యింది. అయితే.. వయసు పెరుగుతున్న కొద్దీ వ్యక్తుల ముఖాల్లో తేడాలు వస్తుండడం సర్వసాధారణం. దీంతోపాటు ఇంటి చిరునామాలు మారుతుండడంతో అటు అధికారులు, ఇటు ఆధార్ కార్డుదారులు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో మనం ఎప్పటికప్పుడు ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆధార్‌లో మార్పులు, చేర్పులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ ఎప్పటికప్పుడు అవకాశం కల్పిస్తూ వస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆధార్ అప్‌డేట్ సర్వీసు ఛార్జీలను ఉడాయ్ తాజాగా సవరించింది. పెరిగిన ఛార్జీలు అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వచ్చాయి. ఇవి సెప్టెంబర్ 30, 2028 వరకు చెల్లుబాటు అవుతాయి. సర్వీసును బట్టి ఛార్జెస్‌లో మార్పులు ఉంటాయి.

## చిన్నారుల ప్రాణాలు తీస్తున్న దగ్గు మందు..

మధ్యప్రదేశ్ లోని చింద్వారా జిల్లాలో కలుషిత దగ్గు మందుల కారణంగా వరుసగా చిన్నారులు ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగిస్తోంది. కిడ్నీ వైఫల్యం కారణంగా కేవలం పక్షం రోజుల్లోనే తొమ్మిది మంది పిల్లలు మరణించడం దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఈ మరణాలకు దగ్గుమందే కారణమని తేలింది. ఆ చిన్నారులు వినియోగించిన రెండు రకాల దగ్గు సిరప్‌లు విషపూరితమైనట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో అధికార యంత్రాంగం వాటిని నిషేధించింది. జిల్లాలోని పరాసియా, న్యూటన్ చిక్లి, సమీప గ్రామాలకు చెందిన ఐదేళ్ల లోపు పిల్లలు జ్వరం, జలుబు, దగ్గు బారిన పడ్డారు. స్థానిక డాక్టర్లు జ్వరం మందులతోపాటు దగ్గు సిరప్‌లు రాశారు. వాటిని వాడిన పిల్లలు కొద్దిగా కోలుకున్నారు. ఆ తర్వాత వారిలో కిడ్నీ సమస్యలు తలెత్తాయి. మెరుగైన చికిత్స కోసం కొందరు పిల్లలను మహారాష్ట్రలోని నాగ్‌పూర్ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ముగ్గురు చిన్నారులు మరణించారు. సెప్టెంబర్ 7 నుంచి 20 వరకు 15 రోజుల్లో మూత్రపిండాల ఇన్ఫెక్షన్ కారణంగా ఆరుగురు పిల్లలు చనిపోయారు. ఇప్పుడు ఆ సంఖ్య తొమ్మిదికి పెరిగింది.

## సీసీటీవీలో రికార్డ్ అయిన దృశ్యాల ఆధారంగా పోలీసుల దర్యాప్తు



**చేగుంట అక్టోబర్ 3( మన వార్త ప్రతినిధి )**
చేగుంట మండలంలోని పెద్ద చిన్నూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడిలో గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని ఇద్దరు దుండగులు దొంగతనానికి పాల్పడ్డారు, శుక్రవారం ఉదయం గ్రామస్తులు గుడి దగ్గరకు వెళ్లగా దేవాలయం తలుపులు తెరిచి ఉండడంతో విషయాన్ని గమనించిన స్థానికులు చేగుంట పోలీసులకు సమాచారం అందించారు విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సీసీటీవీలో రికార్డ్ అయిన దృశ్యాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు దొంగతనానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## డిప్యూటీ కలెక్టర్ సాధించిన మిందె రవితేజకు గ్రామస్తులు ఘన సన్మానం...



**ఇల్లంతకుంట,అక్టోబర్ 03 (మన వార్త ప్రతినిధి)**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామానికి చెందిన మిందె లక్ష్మి రాజు కుమారుడు మిందె రవితేజ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో 66వ ర్యాంక్ సాధించి కామారెడ్డి జిల్లాలో డిప్యూటీ కలెక్టర్గా ఎంపికయ్యాడు. దసరా పండుగ సందర్భంగా స్వగ్రామం దాచారంలో ఆయనకు గ్రామస్థులు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెప్పాల గంగాధర్,మాజీ ఎంపిటిసి బర్ల తిరుపతి పాల్గొని మాట్లాడుతూ,రవితేజ విజయం యువతకు స్ఫూర్తిదాయకమని,దాచారం గ్రామ చరిత్రలో ఇదే మొట్టమొదటి గ్రూప్-1 ఉద్యోగం కావడం గర్వకారణమని పేర్కొన్నారు. రవితేజ విజయానికి ఆయన తల్లిదండ్రుల కృషి,వ్యక్తిగత శ్రమ ప్రధాన కారణమని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ ఘన సన్మాన కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువత,మహిళలు ఉత్సాహంగా పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.

## పొట్టిపల్లి లో ధమ్మ చక్ర పరివర్ధన్ దీవస్



**-బౌద్ధంతో శాస్త్రీయ జీవనాభివృద్ధి...**
**-బాలరాజు సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి...**

**జహీరాబాద్, అక్టోబర్ 3 (మన వార్త):**
బౌద్ధం మార్గం అనుసరించడం ద్వారా శాస్త్రీయ జీవన పురోగతి తో పాటు, కుల ఆధిపత్య పీడన నుండి విముక్తి లభిస్తుందని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బాలరాజు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన దమ్మచక్ర పరివర్ధన్ దీవస్ ను పురస్కరించుకుని సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో పొట్టిపల్లి గ్రామంలో పంచశీల పతాకాన్ని ఆవిష్కరించారు. జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండలం పొట్టుపల్లి గ్రామం లో గురువారం రాత్రి ధమ్మచక్ర పరివర్ధన్ దీవస్, అశోక విజయ దశమి కార్యక్రమం నిర్వహించారు. అంబేద్కర్ అభిమానులు, బుద్ధిస్ట్ సొసైటీ సభ్యులు మచ్చేందర్, యువకులు, విద్యార్థులు, పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ డి రాష్ట్ర నాయకులు బాలరాజు మాట్లాడుతూ, మనువాద ఆచారాలతో పీడిత ప్రజలను బానిసలుగా చూడటాన్ని డాక్టర్ అంబేద్కర్ జీర్ణించుకోలేక, పీడిత ప్రజలను కుల వివక్ష నుండి విముక్తి చెయ్యడానికి బౌద్ధ ధర్మాన్ని స్వీకరించారని అన్నారు. గౌతమ బుద్ధుడు చూపిన ధమ్మ మార్గాన్ని అనుసరిస్తూ, డాక్టర్ అంబేద్కర్ ఇచ్చిన జ్ఞానంతో పీడిత ప్రజల హక్కుల కొరకు ఉద్యమిస్తూ, శాస్త్రీయ సమాజ అభివృద్ధికి కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు.

## గజ్వేల్ లో త్వరలో అంత్యేష్టి ఏర్పాటు : ఎన్ సీ సంతోష్



**గజ్వేల్ అక్టోబర్ 03 మన వార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ గజ్వేల్ లో శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సొంత ఇల్లు, ఇంటి స్థలం లేని వారు దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే హిందు సంప్రదాయం ప్రకారం అంత్యక్రియల కార్యక్రమాలు జరుపుకోవడానికి ఇబ్బందిగా మారిన ప్రస్తుత తరుణంలో ఒక రెండు గదుల ఇల్లు అంత్యక్రియ కార్యక్రమాలు జరుపుకోవాడానికి ప్రతి వర్గానికి అందుబాటులో ఉండే విధంగా త్వరలో వైశ్య సంఘం సహకారంతో ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది అని అన్నారు స్థలం సేకరణ జరుగుతుందని త్వరలో భవనం నిర్మాణం పూర్తి చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయని అన్నారు ఈ కార్యక్రమంలో ఇంటర్ నేషనల్ వైశ్య ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు నేతి శ్రీనివాస్,గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు కైలాస ప్రభాకర్, అత్తెల్లి నాగేంద్రం ,కొమరవెల్లి ప్రవీణ్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఫ్రెండ్స్ ఫర్ యు అసోసియేషన్ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, ఉత్తునూరి సంపత్, బ్రాహ్మణపల్లి బిక్షపతి, నరేందర్ రెడ్డి,దయానంద రెడ్డి, ఉన్నారు

## కాంగ్రెస్ నాయకుడు బిజెపి పార్టీలో చేరిక...



**జమ్మికుంట,అక్టోబర్ 03( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మాదారపు లింగారావు బీ జె పి లో చేరాడు. బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి కమలం కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షులు సంపల్లి సంపత్ రావు, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ, సర్పంచ్ రావుల సంపత్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ..



**జమ్మికుంట, అక్టోబర్ 03( మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండలంలోని ఎస్టి కాలనీకి చెందిన లోకిని ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారపు మహేష్ శుక్రవారం పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని 50 కిలోల బియ్యాన్ని అందజేసి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కార్యదర్శి గంగారం మహేష్ మాట్లాడుతూ ఇల్లంతకుంట గ్రామ ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందుండి తన సహాయ సహకారాలను అందజేస్తానని తెలిపారు

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఇన్సెంటివ్ చెల్లింపులో జరిగిన జాప్యంపై తీవ్ర నిరసన తెలిపిన ఏఐటియుసి

### డబ్బులు చెల్లించాలని బ్యాంకు మేనేజర్ కు వినతి పత్రం ఇచ్చిన ఏఐటీయూసీ ప్రతినిధి బృందం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 3( మనవార్త ప్రతినిధి)**
సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం మరియు యాజమాన్యం దసరా పండుగ సందర్భంగా ఇన్సెంటివ్ క్రింద 5500/- చెల్లించే విషయంలో జరిగిన జాప్యం పై సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ - ఏఐటీయూసీ నాయకులు తీవ్ర నిరసనను తెలియజేశారు. శుక్రవారం నాడు కొత్తగూడెం లోని విద్యానగర్ హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వద్దకు వెళ్లి బ్యాంకు మేనేజర్ ని కలిసి వినతిపత్రం సమర్పించారు. సింగరేణి యాజమాన్యం నిర్ణయం మేరకు హెచ్డిఎఫ్సి బ్యాంకులో శాలరీ అకౌంట్స్ ప్రారంభించి లావాదేవీలు నిర్వహిస్తున్నప్పటికీ ట్రాన్సాక్షన్ సకాలంలో జరగడంలేదని విమర్శించారు. బుధవారం నాడు బ్యాంకులో చెక్కులు మరియు కాంట్రాక్ట్ కార్మికుల అకౌంట్స్ లిస్టులను సమర్పించినప్పటికీ శుక్రవారం వరకు కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాలలో డబ్బులు పడకపోవడం సరికాదని యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యు కృష్ణ ఫర్ లు విమర్శించారు. తక్షణమే ఇన్సెంటివ్ డబ్బులు చెల్లింపుకు చర్యలు తీసుకోపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు. ఎంచంద్రశేఖర్,కేనరసింహ,శంకర్,అనసూయ,శేఖర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు..



**జమ్మికుంట, అక్టోబర్ 03( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ ఆదేశాల మేరకు గురువారం మేనేజర్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు మహాత్మా గాంధీజీ అని, ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారన్నారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంత మూలాలు అని, ఆయన పూర్తి పేరు మోహన్ దాస్ కరంచంద్ గాంధీ అని చెప్పారు. ఆయన సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలన్నారు. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి, అన్ని మతాలూ, కులాలూ ఒకటే అని చాటిన మహోన్నతమైన వ్యక్తి గాంధీజీ అని తెలిపారు. ఆయన చూపిన అడుగుజాడల్లో నేటి యువత ఆదర్శంగా తీసుకొని నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు సి అ భాస్కర్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం,ఆర్య వైశ్య నాయకులు రావికంటి సురేందర్ , నర్సన్న, శ్రీనివాస్,సమ్మయ్య , రాజభాస్కర్, పలువురు పాల్గొన్నారు.


## ఇల్లంతకుంటలో దుర్గాదేవి లక్కీ డ్రా విజేత మామిడి శ్రీకాంత్...



**-కూతురు మామిడి సాక్షి ప్రియ వర్దిని పేరుతో వేసిన టికెట్ ద్వారా తండ్రి స్కూటీ బహుమతి గెలుచుకున్నారు...**


**ఇల్లంతకుంట,అక్టోబర్ 3 (మన వార్త ప్రతినిధి):**
ఇల్లంతకుంట మండల కేంద్రంలో హిందూ వాహిని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి. దుర్గాదేవి విగ్రహాన్ని ప్రతిష్టించిన రోజు నుంచి వరుసగా తొమ్మిది రోజుల పాటు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల ప్రత్యేక ఆకర్షణగా నిర్వహించిన లక్కీ డ్రాలో ప్రధాన బహుమతిగా స్కూటీని ఉంచారు. రూ. 200 టికెట్తో శుక్రవారం ప్రజల సమక్షంలో డ్రా చేపట్టగా,ఇల్లంతకుంటకు చెందిన మామిడి సాక్షి ప్రియ వర్దిని పేరుతో వేసిన టికెట్ విజేతగా నిలిచింది. ఆ బహుమతి ఆమె తండ్రి మామిడి శ్రీకాంత్కు దక్కింది. విజేతకు స్కూటీని శ్రీ మల్లికార్జున షోరూం ప్రొప్రైటర్ మరియు మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య ఘనంగా అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ తొమ్మిది రోజుల పాటు విజయవంతంగా సాగిన ఉత్సవాల్లో గ్రామస్థుల భాగస్వామ్యం ప్రశంసనీయం అని పేర్కొని,అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రేమ వివాహం చేసుకున్న మహిళ ఆత్మహత్య



**కోరుట్ల అక్టోబర్ 03 మన వార్త ప్రతినిధి**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామానికి చెందిన బోదాసు గంగోత్రి (22) అదే గ్రామానికి చెందిన అల్లేపు సంతోష్తో ప్రేమించి గత నెల సెప్టెంబర్ 26 న వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం అక్టోబర్ 2న దసరా పండుగ నాడు ఆమె భర్తతో కలిసి తల్లి ఇంటికి వచ్చిన గంగోత్రి, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తుండగా చిన్న గొడవ జరిగింది. ఆపై దంపతులు భర్త ఇంటికి వెళ్లారు. తదుపరి అక్టోబర్ 3న సంతోష్ ఇంట్లో గంగోత్రి ఉరి వేసుకొని మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు గుర్తించారు. గంగోత్రి మరణం ఆత్మహత్య కారణంగా జరిగిందా? లేక ఇతర అనుమానాస్పద కారణాల వలన జరిగిందా అన్నది స్పష్టత కావలసి ఉందని మృతురాలి తల్లి బోదాసు శారద (40) ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఇబ్రహీంపట్నం తహసిల్దార్ చే శవపంచామని నిర్వహించి శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు

## ఎర్దండి గ్రామ చెరువులో వ్యక్తి మృతదేహం లభ్యం



**కోరుట్ల అక్టోబర్ 03 మన వార్త ప్రతినిధి**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామ శివారులో ఉన్న చెరువులో వాకమల్ల వెంకటేష్ (33), ఎస్సీ మాల, ఎర్దండి నివాసి అయిన యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల సమాచారం ప్రకారం, గత నెల 30 తేదీ నాడు మద్యం మత్తులో భార్యతో గొడవ జరిగి విరక్తి చెందిన వెంకటేష్ ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. శుక్రవారం వెంకటేష్ మృతదేహం చెరువులో తేలియాడుతున్నట్లు కుటుంబ సభ్యులు గుర్తించి పోలీసులు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు అతను మద్యం మత్తులో పడిపోయి చెరువు లో మృతి చెందినవాడేనని భావిస్తున్నారు. ఈ విషయంలో మృతుడి భార్య ఫిర్యాదు చేయడంతో ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బాధ్యతలు చేపట్టిన గుడిసె సదానందం కు సన్మానం

### జూనియర్ సివిల్ జడ్జిని మర్యాదపూర్వకంగా కలిసిన అధ్యక్షులు



**వేములవాడ అక్టోబర్ 03 ( మన వార్త ప్రతినిధి)**
వేములవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ న్యాయవాది గుడిసె సదానందం ను శుక్రవారం న్యాయవాదులు శాలువాలతో ఘనంగా బార్ అసోసియేషన్ హాల్లో సన్మానించారు. అనంతరం వేములవాడ ఇన్చార్జ్ జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్ ను మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జడ్జి నూతన బార్ అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి ఉపాధ్యక్షులు కటకం జనార్ధన్, నాగుల సత్యనారాయణ, రేగుల దేవేందర్, పొత్తూరు అనిల్ కుమార్, వేముల సుధాకర్ రెడ్డి, పర్లపెల్లి అంజయ్య తదితరులున్నారు.

# నిబంధనలు పాటించని ఐ డి ఈ ఎల్ కంపెనీ

**-దేగలమడుగు రహదారి భద్రతా సమస్య: రైతులు ఆందోళన...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 3 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం, దేగలమడుగు గ్రామంలోని ఐడియల్ ఇండస్ట్రియల్ ఎక్స్‌ప్లోసివ్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీకు వెళ్లే రహదారి భద్రతా ప్రమాణాలకు తగని విధంగా లేకపోవడం వల్ల గ్రామస్తులు, రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నాయి. రహదారి పక్కా నిర్మాణం లేకపోవడంతో వాహనాలు గాలి దుమ్ము ఎత్తుతూ దూసుకెళ్తున్నాయి. దాంతో పంటలు నష్టపోతున్నాయి, పశువులు ప్రమాదానికి గురవుతున్నాయి. ఎండాకాలంలో దుమ్ముతో పంటలు చెడిపోవడం, వర్షాకాలంలో బురద కారణంగా రోడ్డు ఉపయోగించలేనవుతున్నందుకు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నిపుణుల సూచనల ప్రకారం, పారిశ్రామిక రహదారులు కనీసం ఆరు నుండి ఏడు మీటర్ల వెడల్పుతో ఉండాలి. రహదారి సిమెంట్ లేదా దాంబర్ రహదారి రూపంలో ఉండడం వలన వాహనాలు సౌకర్యంగా ప్రయాణించగలవు. రహదారి పక్కన స్థిరమైన చెట్లు లేదా సరిహద్దు గోడలు నాటడం ద్వారా దుమ్ము తగ్గించవచ్చు, వర్షాకాలంలో బురద నియంత్రించవచ్చు. రహదారి పక్కన పలకలు, సూచనలు, నిర్దేశక గుర్తులు ఉండటం ద్వారా పశువులు, గ్రామస్తులు ప్రమాదానికి గురికావడం తగ్గుతుంది. అలాగే, రహదారి పక్కన ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ కనీసం మూడు నుండి ఐదు మీటర్ల భద్రతా మిగులు ఉండేలా మార్చడం అవసరం.గ్రామస్తులు, రైతులు ఈ రహదారి పక్కా నిర్మాణం, చెట్లు నాటడం, దుమ్ము నియంత్రణ, ట్రాన్స్ఫార్మర్ సురక్షిత ప్రదేశంలో మార్చడం వంటి చర్యలను వెంటనే ప్రభుత్వాధికారులు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని వారు హెచ్చరించారు.




# హుండీ వితరణ చేసిన గూడుషా

**దేవరకద్ర,అక్టోబర్03(మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా మదనాపురం మండలం కొన్నూరు గ్రామంలో గ్రామ దేవత ఎల్లమ్మ గుడికి విజయదశమి రోజున హుండీ వితరణ చేసిన గూడుషా. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలందరి ఆయురారోగ్యాలతో ఉండాలని పాడిపంటలతో సుఖశాంతులతో వెలగాలని ఎల్లమ్మ తల్లిని వేడుకొన్నారు. తదనానంతరం వాల్మీకి సోదరులు గూడుషా ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొగ్గు చంద్రన్న, వెంకన్న, కురుమన్న,మొగిలన్న , చోటమియా, మహేష్, విజయ్, రాములు,మన్యం,రవి,గోపాల్, కేతపల్లి అంజన్న, గుంటూరు శీను తదితరులు పాల్గొన్నారు.



## దుర్గామాతలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మైనంపల్లి...

**చిన్న శంకరంపేట అక్టోబర్ 3(మన వార్త ప్రతినిధి )** గత 20 సంవత్సరాల నుండి ప్రతి సంవత్సరం దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని అమ్మవారి కృపా కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు అన్నారు,చిన్న శంకరంపేట మండలం కొరివి పల్లి గ్రామంలోని దుర్గామాత దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అమ్మవారి నిమజ్జనోత్సవం లో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఆయన భక్తులకు అన్నప్రసాదాన్ని అందజేశారు, ఆలయ పూజారి శివప్రసాద్ మైనంపల్లి హనుమంతరావుకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు, కార్యక్రమానికి హాజరైన ఆయనకు ఆలయపూజారి శివప్రసాద్ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ నిర్మాణం నుండి ప్రతి సంవత్సరం దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని అమ్మవారి కటాక్షాలతో ప్రజలంతా కూడా దేశాలతో ఉండాలని ఆయన అమ్మవారిని కోరుకుంటున్నాను తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు, జంగారాయి సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, యాదవరావు, పుల్లారావు, శ్రీనివాస్ చౌదరి,మనోజ్ కుమార్, ఉదయ్ కుమార్, సుధాకర్,తిగుళ్ల బిక్షపతి,రామచంద్రం, సురేందర్, మోహన్ నాయక్,అశోక్ నాయక్, రాజకుమార్ గౌడ్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.



## ఎంబిబిఎస్ సీట్ సాధించిన విద్యార్థినిని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

**పెబ్బేరు.అక్టోబర్03 (మన వార్త ప్రతినిధి)** ఆకలి వేస్తే అన్నం మెతుకులు కాదు అక్షరాలు తినాలని ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పిన స్ఫూర్తితో ఎంబిబిఎస్ సిట్ సాధించిన చదువుల తల్లి ఇందు,ను శుక్రవారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. పెబ్బేరు మండలం రంగాపురం గ్రామానికి చెందిన సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య శారద దంపతుల కూతురు పెద్దింటి ఇందు ఉన్నతమైన చదువులు చదివి ఎంబిబిఎస్ తన లక్ష్యంగా పెట్టుకొని పేదరికం నిర్మించాలంటే అక్షర జ్ఞానం వికసించాలని ఒక ఆలోచనతోని నీట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ రాసి మంచి ర్యాంక్ సాధించింది. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా **SVS** ఎంబిబిఎస్ మెడికల్ కాలేజీ లోనే సీట్ రావడం ఆనందనియమని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ...గత ప్రభుత్వం విద్యను విస్మరించిందని ప్రస్తుత కాంగ్రెస్ రేవంత్ ప్రభుత్వం విద్యకు వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కావలి బాలస్వామి,పిట్ట నాగేంద్రం,బెర్కి లక్ష్మయ్య,దశరథం,సంధ్యపోగు రాజు,దేవర్ల అంజి తదితరులు పాల్గొన్నారు



## ఎలక్ట్రిక్ పైపులతో వెళ్తున్న లారీలో చెల్లరగిన మంటలు

**చేవెళ్ల. అక్టోబర్ 3 మన వార్త ప్రతినిధి.**

చేవెళ్ళ మున్సిపల్ పరిధిలోని పామెన గేట్ సమీపంలో ఎలక్ట్రికల్ పైపులతో సీతారాంపూర్ నుండి చేవెళ్ల వైపు వస్తున్న లారీ కంటైనర్ ఒక్కసారిగా భారీ మంటలతో దగ్ధం, సకాలంలో చేవెళ్ల ఫైర్ సర్వీస్ స్టేషన్ వారు వచ్చి మంటలు ఆర్పి భారీ ప్రమాదాన్ని నిలువరించారు. అలాగే లారీ మాత్రం మంటలతో డ్రైవర్ క్యాబిన్ పూర్తిగా దగ్ధమయ్యింది.



# దసరా క్రికెట్ టోర్నీ యువతకు ప్రోత్సాహం...

**-జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్...**



**పెబ్బేరు.అక్టోబర్03 (మన వార్త ప్రతినిధి)** మున్సిపాలిటీలోని పదో వార్డులో దసరా పండుగ సందర్భంగా ఎస్ఆర్పిఎల్ యుత్ ఆధ్వర్యంలో సీజన్10 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్ కు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మొదటి స్పాన్సర్ గా వ్యవహరించారు. విజేతలకు కప్పుతో పాటు మొదటి నగదు రూ,5వేలు అందజేశారు. ఓజి వారియర్స్ మొదటి బహుమతి గెలుచుకోగా,జికేఎస్ రన్నరప్ గా నిలిచింది. క్రీడల ద్వారా యువతను ప్రోత్సహిస్తున్న అక్కి శ్రీనివాస్ గౌడ్ కు ఎస్ఆర్పిఎస్ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీసీతారామ చంద్రస్వామి వారి దేవస్థానం, భద్రాచలంలో శబరి స్మృతి యాత్ర



**భద్రాచలం టౌన్, అక్టోబర్ 03, మన వార్త ప్రతినిధి.**
ఆశ్వీయుజ పూర్ణిమ సందర్భంగా అక్టోబర్ 7న భద్రాచలంలో "శబరి స్మృతి యాత్ర - 2025"ను గిరిజన ఉత్సవముగా నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వాహణ అధికారి ప్రకటించారు. గత సంవత్సరాల్లోలాగే ఈ ఏడాది కూడా అత్యంత వైభవంగా ఈ వేడుకలను నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 6.30 గంటలకు శబరి చిత్రపటముతో గిరిప్రదక్షిణ ప్రారంభమవుతుంది. అనంతరం తెలంగాణా టూరిజం వద్ద ఉన్న దమ్మక్క విగ్రహానికి విశేష పూజలు జరగనున్నాయి. కార్యక్రమాలలో భాగంగా ఆలయంలో శ్రీ స్వామివారి కళ్యాణోత్సవం, దేవస్థాన ప్రచార రథముతో శోభాయాత్ర కొనసాగేరు. తరువాత శ్రీ స్వామివారి ప్రచార మూర్తుల కళ్యాణోత్సవం జరగనుంది. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వితరణ చేయనున్నారు. ఈ భక్తి సంగమంలో భక్తులు అధికంగా పాల్గొని, కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో శ్రీ స్వామి వారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 1,41,846 అని అధికారులు తెలియజేసారు.

# పాదయాత్ర భక్తులకు పండ్ల పంపిణీ



**జహీరాబాద్, అక్టోబర్ 3 (మన వార్త):** పాద యాత్రగా వెళుతున్న భక్తులకు దప్పిక తీర్చడం, భగవంతుని దర్శనానికి వెళుతున్న వారికి సహకరించడం ఆధ్యాత్మిక మార్గంలో పుణ్య కార్యమని మాజీ సర్పంచ్, బిఆర్ఎస్వీ నాయకులు జట్గొండ మారుతి అన్నారు. తుల్జాపూర్ భవాని మత దర్శనానికి పాదయాత్రగా బయలు దేరిన భక్తులకు పండ్లు, మంచి నీరు పంపిణీ చేసినట్లు జట్గొండ మారుతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జట్గొండ మారుతి తో పాటు మాజీ వార్డ్ సభ్యులు విట్టల్, యువ నాయకులు దత్తు, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# తోటి స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు



**మునగాల అక్టోబర్ 03(మన వార్త ప్రతినిధి)** తోటి స్నేహితుడు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి అండగా నిలిచారు తనతో పదో తరగతి చదివిన స్నేహితులు. శుక్రవారం మునగాల మండలం కలకోవా గ్రామంలో గ్రామానికి చెందిన కొమ్మరాజు నాగ సైదులు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, 1996-2007 పదవ తరగతి చదువుకున్న స్నేహితులు తోటి స్నేహితుల సహాయంతో లక్ష 50 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన తోటి స్నేహితుల ఔదార్యాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పనస విజయకుమార్, దొడ్డారపు సతీష్, గన్న సతీష్, వసంతారావు, వీరబాబు, బాలగంగాధర్, వినోద్, నరేష్, ఏసుబాబు, షబ్బీర్, స్వాతి విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమాత ఉత్సమ కమిటీ ఆధ్వర్యంలో లక్కీ డ్రా...



**-విజేతలకు బహుమతులు అందజేత...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామ బొడ్రాయి సెంటర్లో ఏర్పాటు చేసిన దుర్గామాత ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు లక్కీ డ్రా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సెంటర్లో గత 15 సంవత్సరాలుగా దుర్గామాత విగ్రహాన్ని ప్రతిష్టించి ఘనంగా పూజలు , హోమాలు , యజ్ఞాలు నిర్వహిస్తూ అత్యంత భక్తి శ్రద్ధలతో దుర్గామాత భక్తులు గ్రామ పెద్దలు ప్రజలు పూజలు నిర్వహిస్తున్నారు. అయితే , కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుండు ముత్తయ్య గౌడ్ , గౌరవాధ్యక్షులు బబ్బురి సురేష్ గౌడ్ , ముద్దసాని ఉపేందర్ గౌడ్ , నోముల నరసింహ , కమిటీ ముఖ్య సలహాదారులు గుండు మనీష్ గౌడ్ , గౌరవ సలహాదారులు కల్లెం కృష్ణ గౌడ్ , శెట్టి గోపాల్ యాదవ్ , కోట ఆంజనేయుడు , చందాల కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్గా రాసాల నరసింహ యాదవ్ , జక్కుల చంద్రయ్య యాదవ్ , కమిటీ అధ్యక్షులు బబ్బురి సురేష్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి నీలాంజనేయులు గౌడ్ , కోశాధికారి గుండు రవి గౌడ్ ,నా ఉపాధ్యక్షులు కోట చంద్రశేఖర్ , కల్లెం సాగర్ , కోట సందీప్ , చుక్కల రామారావు , కోట లక్ష్మయ్య , సహాయ కార్యదర్శులు గా బబ్బురి పెద్ద సుమన్ గౌడ్ , పబ్బాల చిన్న , కె.రమేష్ , కె.నరేష్ , చిన్న సామి , ప్రధాన కార్యదర్శి స్వర్గం శివ ,శిబి. దినేష్ , పి.సంజీవ , ఆర్గనైజింగ్ కమిటీ సభ్యుడుగా కె. ఉప్పల స్వామి , ఎన్. భాను , బి.మరళి , నిధి సేకరణ కమిటీ చైర్మన్గా మాటూరి శంకర్ ల నేతృత్వంలో ప్రతి ఏటా నిర్వహిస్తున్న లక్కీ డ్రా కార్యక్రమంలో ఉల్లాసంగా పాల్గొని డ్రాలో గెలుపొందిన విజేతలకు ఉత్సవ కమిటీ సభ్యులు బహుమతులను అందజేశారు. డ్రాలో విజేతలుగా గెలుచుకున్న ఎలక్ట్రానిక్ స్కూటీ చుక్కల శ్రీనివాస్ , వాషింగ్ మిషన్ నీలాంజనేయులు , 25 గ్రాముల వెండి రామకృష్ణ , నరేష్ , లక్ష్మణ్ , హీరో రేంజర్ సైకిల్ కె.నరేష్ , మిక్సీ మాటూరి వరుణ్ , కల్లెం కృష్ణ , గ్లీజర్ స్వర్గం శివ , ఐరన్ బాక్స్ నరసింహ , వెంకటేష్ , టేబుల్ ఫ్యాన్ సుక్కల నరసింహ , 5 గురికి స్మార్ట్ వాచీలు , గ్యాస్ స్టవ్ రాసాల రాజు , బబ్బురి భాను , కన్సోలేషన్ బహుమతులు 10 మందికి పార్కర్ పెన్నులు , 10 మందికి కుంకుమ భరణిలు , దేవి శరన్నవరాత్రులలో భాగంగా అమ్మవారికి సమర్పించిన పట్టు వస్త్రాలను వేలం వేసి వేలం పాటలో గెలుపొందిన సభ్యులకు దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# డ్రగ్స్ ను, ట్రావెల్స్ బస్సును సీజ్ చేసిన అధికారులు



**జహీరాబాద్, అక్టోబర్ 3 (మన వార్త):** బస్సులో అక్రమంగా తరలిస్తున్న డ్రగ్స్ ను సీజ్ చేసినట్లు జహీరాబాద్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విధి నిర్వహణలో భాగంగా మాడిగి శివారు జాతీయ రహదారి 65 ఎక్సైజ్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేయగా, గోవా నుండి హైదరాబాద్ వైపు వస్తున్న ట్రావెల్స్ బస్సులో డ్రగ్స్ దొరికినట్లు మీడియా సమావేశంలో సిఐ తెలిపారు. బస్సులో ఉన్న 195 డబ్బాలలో 7 లక్షల 31 వేల 250 రూపాయల విలువగల నైట్రోఫాం దొరికినట్లు చెప్పారు. స్మగ్లర్లు ట్రావెల్స్ బస్సులలో డ్రగ్స్ ను తరలిస్తూ అక్రమ వ్యాపారం చేస్తున్నారని, అక్రమ డ్రగ్స్ వ్యాపారాన్ని నివారించే దిశగా ఎక్సైజ్ శాఖ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు. పట్టుబడిన డ్రగ్స్ ను, బస్సును సీజ్ చేసి, కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమం రద్దు...



**–ప్రకటనలో వెల్లడించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ / 03 / మన వార్త జిల్లా ప్రతినిధి** స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం రోజు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని , జెడ్పిటిసి ఎంపీటీసీ , స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని , ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

# ఘనంగా విజయదశమి వేడుకలు...



**చిన్న శంకరం పేట అక్టోబర్ 3( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం వివిధ గ్రామాలలో విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించారు స్త్రీ పురుషులు చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా నూతన వస్త్రాలు ధరించి పాలపిట్టను దర్శనం చేసుకొని జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించారు ఆయుధపూజ వాహన పూజ లు చేసుకున్నారు,దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు, జమ్మి పత్రాలను ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటూ అల్లాయబలై చేసుకొని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గ్రామాలలో కార్యక్రమాలను నిర్వహించారు అనంతరం మహిషాసురుని దగ్ధం చేశారు.

# దసరా ధమాకా గా వాలీబాల్ టోర్నమెంట్



**చేవెళ్ల :అక్టోబర్ 3 మన వార్త ప్రతినిధి.** దేవునిఎర్రవల్లి గ్రామంలో దసరా ధమాకా గా వాలీబాల్ టోర్నమెంట్ (%ణ్ూూ%)దేవునిఎర్రవల్లి స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామ యూవత అందరూ కూడ ఈ యొక్క టోర్నంంట్ లో పాలుపంచుకొని తమ యొక్క అట ప్రతిభను కనబరిచ్చినారు. ఈ టోర్నమెన్మెంట్లో నాలుగు టీం లు గా ఏర్పడి మొదట లీగ్ మ్యాచ్ లో విజేతగా నిలిచిన మహిపాల్ అండ్ టీమ్ ఫైనల్ లో రెండు టీమ్స్ నువ్వా నేనా అన్నట్టు గా తమ ఆట ను కనబరిచారు ఇందులో ఫైనల్ మ్యాచ్ లో విన్నర్ గా మహిపాల్ టీం గెలవడం జరిగింది రన్నర్ గా సుభాష్ రెడ్డి టీం విజేతలుగా నిలిచాయి. ఈ టీం లకు ప్రైజ్ స్పాన్సర్ గా కరికే శ్రీనివాస్ ప్రైజ్ మనీ ఇయ్యడం జరిగింది, ఈ కార్యక్రమం లో (%ణ్ూూ%) తరపున సామ రాఘవ రెడ్డీ అండ్ కరికే మల్లేష్ మరియు గ్రామ యూవత మరియు గ్రామ ప్రజలు పాలుగోన్నారు.

## భద్రాచల ట్రైబల్ మ్యూజియానికి సందర్శకుల రద్దీ పెరుగుతోంది – ప్రాజెక్ట్ అధికారి



**దుమ్ముగూడెం, అక్టోబర్ 3, మన వార్త ప్రతినిధి.** భద్రాచలంలోని ఐటీడీఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియం వద్ద సందర్శకుల రాకపోకలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ముఖ్యంగా దసరా సందర్భంలో దేవస్థానం దర్శనార్థం వచ్చే భక్తులు తప్పనిసరిగా ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించి గిరిజన వంటకాలు, పాత తరపు చిత్రాలు, కళాఖండాలను వీక్షించి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మ్యూజియాన్ని పరిశీలించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ మాట్లాడుతూ, “దేవస్థానానికి వచ్చే భక్తులు ఆటో డ్రైవర్ల సహకారంతో మ్యూజియాన్ని తప్పక సందర్శిస్తున్నారని, భద్రాచలమే కాక హైదరాబాదు సహా దూరప్రాంతాల నుండి వచ్చిన భక్తులు కూడా ఇక్కడి గిరిజన సంప్రదాయ జీవన శైలి, కళను తెలుసుకుంటూ సంతోషిస్తున్నారని” వివరించారు. ప్రస్తుతం మ్యూజియంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా క్రీడా వస్తువులు, చిన్న నావలు, రిమోట్ కంట్రోల్ వాహనాలు ఏర్పాటు చేయబడినట్లు ఆయన తెలిపారు. అలాగే ఐటీడీఏ చరిత్రను ప్రతిబింబించే ప్రత్యేక బోర్డులు, స్వాగత బోర్డులు ఏర్పాటు చేయడం వలన సందర్శకులు మ్యూజియంలో ప్రవేశించకముందే అందులోని అంశాలపై సమాచారం పొందుతున్నారని రాహుల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మ్యూజియం ఇన్‌చార్జ్ వీరస్వామి, సిబ్బందిలో జూమ్ లాల్, జానీ, బుజ్జి, ప్రవీణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కలకొండ గ్రామ యువత పోలీస్ ఉద్యోగాలలో రాణించాలి చింతపల్లి వెంకటయ్య గౌడ్



**కల్వకుర్తి. అక్టోబర్ 3. మన వార్త ప్రతినిధి** మాడుగుల మండలం కలకొండ గ్రామ యువత రాబోయే పోలీస్ నోటిఫికేషన్ లో రాణించాలి అనే ఉద్దేశం తో చింతపల్లి వెంకటయ్య గౌడ్ ,జిల్లా పరిషత్ పాఠశాల లో లాంగ్ జంప్, హై జంప్, కోర్ట్ ను ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ కలకొండ యువత రన్నింగ్,లాంగ్ జంప్, హై జంప్ ప్రాక్టీస్ కోసం హైదరాబాద్ వెళ్తున్నారని అక్కడ డబ్బులు పెట్టి కోచింగ్ తీసుకుంటున్నారు.అలా డబ్బులు పెట్టి కోచింగ్ తీసుకునే బదులు కలకొండ గ్రామంలోని ఉన్న పాఠశాలలో అన్ని వసతులు కల్పిస్తానని వాటిని ఉపయోగం చేసుకొని, రాబోయే పోలీస్ నోటిఫికేషన్ లో కలకొండ గ్రామ యువత జాబులు సాధించి కలకొండ గ్రామానికి మంచి పేరు తేవాలని యువత కోసం వాలీబాల్ కిట్లు క్రికెట్ కిట్లు ఇలా ఏ అవసరం ఉన్నా తను ఇవ్వడానికి ప్రోత్సహించడానికి ముందుంటానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కలకొండ గ్రామ యువత, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనారు.

# కన్నుల పండగగా తిరుమలనాథ స్వామి సన్నిధిలో దసరా మహోత్సవ వేడుకలు



**–ముఖ్య అతిథులుగా హాజరైన రాచకొండ ఎస్ఓటి అడిషనల్ డిసిపి నంద్యాల నర్సింహారెడ్డి...**

**–రామాయంపేట సిఐ వెంకటరాజా గౌడ్...**

**నిజాంపేట అక్టోబర్ 3(మన వార్త ప్రతినిధి )** మెదక్ జిల్లానిజాంపేట మండలం చల్మెడ గ్రామంలో స్వయంభుగా వెలిసిన శ్రీ తిరుమలనాథ స్వామి సన్నిధిలో అంగరంగ వైభవంగా విజయదశమి దసరా మహోత్సవ వేడుకలను దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రాంరెడ్డి ఆలయ కమిటీ ఆధ్వర్యంలోఘనంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాచకొండ అడిషనల్ ఎస్ ఓ టి డిసిపి నంద్యాల నర్సింహారెడ్డి, రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట రాజా గౌడ్, హాజరై జమ్మి చెట్టు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ పూజారి వెంకట రామ్మోహన్ శర్మ మాట్లాడుతూ ఉదయం నుండే స్వామివారికి అభిషేకాలు అర్చనలు ప్రత్యేక అలంకరణ చేపట్టామని సాయంత్రం స్వామివారి పల్లకి సేవలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అనంతరం శమీ వృక్షానికి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై రాజేష్ మాట్లాడుతూ చల్మెడ గ్రామంలో ప్రాచీనమైనటువంటి శ్రీ తిరుమల స్వామి ఆలయంలో విజయదశమి పండుగ వేడుకలను గ్రామ ప్రజలే కాకుండా చుట్టుముట్టు గ్రామాల ప్రజలు హాజరై పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. పూర్వకాలం పండుగలు చేపట్టినట్టుగా గ్రామస్తులందరూ కలిసి పండుగ జరుపుకోవడం గొప్ప విషయం అన్నారు. అలాగే జింబి చెట్టు పూజ అనంతరం స్వామివారి పల్లకి సేవ కార్యక్రమం చేపట్టారు. మరోసారి మండల ప్రజలందరికీ దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి ఆలయ కమిటీ డైరెక్టర్లు మాట్లాడుతూ తరతరాలుగా వస్తున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ తిరుమలనాథ స్వామి సన్నిధిలో విజయదశమి దసరా వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలు అక్షంతలు అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు చప్పట ముత్యంరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ చప్పట నరసింహారెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,ఎల్లా గౌడ్, కాకి రాజయ్య, మల్లన్న దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మేన మల్లేశం, తుమ్మల రమేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి శ్రీ రమ్య హాస్పిటల్ నిర్లక్ష్యం వల్ల గర్భిణీ స్త్రీ మృతి

**–డెలివరీ డేటు సెప్టెంబర్ 21 ఉంటే సెప్టెంబర్ 6 నాడు అనగా15 రోజులు ముందే డెలివరీ చేసిన శ్రీ రమ్య హాస్పిటల్...**

**–శ్రీ రమ్య హాస్పిటల్ ముందు ధర్నాకు దిగిన కుటుంబ సభ్యులు...**

**–25 లక్షల నుండి 30 లక్షలు వరకు ఖర్చు చేసిన భర్త అంజయ్య...**



**కల్వకుర్తి అక్టోబర్ 3 మన వార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని శ్రీ రమ్య హాస్పిటల్ నిర్లక్ష్యం వల్ల ప్రాణం డిండి మండలం కు చెందిన అంజమ్మ వైఫ్ ఆఫ్ ఆంజనేయులు భార్య మృతి. ఆమె భర్త ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ తన భార్య అంజమ్మ 23 సంవత్సరాలు 9 నెలలుగా కల్వకుర్తి పట్టణంలోని రమ్య హాస్పిటల్ లోవైద్యం చేయించుకుంటుందని రమ్య సౌజన్య మేడం తన భార్యకు రక్తం తక్కువ ఉండని చెప్పడంతో నాగర్ కర్నూల్ వెళ్లి రక్తం తెచ్చి ఇవ్వడం జరిగిందని డెలివరీ డేట్ సెప్టెంబర్ 21న ఉంటే డబ్బు సంపాదననే దేయంగా సెప్టెంబర్ 6న ఆపరేషన్ చేయడం జరిగిందని అలా ఆపరేషన్ చేయడం వల్లే తన భార్య అంజమ్మ రక్తస్రావం ఎక్కువ అయిందని తన భార్య ఆరోగ్యం విషమంగా మారిందని డాక్టర్ రమ్య నిర్లక్ష్యం వల్ల తన భార్య చనిపోవడం జరిగిందని డాక్టర్ రమ్య చెప్పడంతో హైదరాబాద్ లోని అగస్త్య హాస్పిటల్ వెళ్లడం జరిగిందని అక్కడ 28 లక్షల వరకు హాస్పిటల్లో ఖర్చు చేయడం జరిగిందని తన భార్యకు వైద్యం జరుగుతుంటే పహడి షరీఫ్ సీ.ఐ తన వద్దకు వచ్చి. 50వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని అంజమ్మ భర్త ఆంజనేయులు మీడియా మిత్రులకు తెలియజేయడం జరిగింది. తనకు న్యాయం జరగాలంటే కల్వకుర్తి పట్టణంలోని శ్రీ రమ్య హాస్పిటల్ ఎదురుగా కుటుంబ సభ్యుల ఆందోళన చేపట్టడం జరిగింది.



# అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి...



**చేగుంట అక్టోబర్ 3( మన వార్త ప్రతినిధి )** అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్ గ్రామ శివారులో చోటుచేసుకుంది, గ్రామంలోని కోడిగుడ్లు(పౌల్ట్రీ) పరిశ్రమలో గురువారం రాత్రి చోటుచేసుకుంది పరిశ్రమ మేనేజర్ కార్మికులు తెలిపిన వివరాలు ప్రకారం అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం కొత్తకోట గ్రామానికి చెందిన భార్యాభర్తలు నాగర్జున ఈశ్వరి గత ఐదు సంవత్సరాల నుంచి పరిశ్రమలో సూపర్వైజర్లుగా పని చేస్తున్నారు శుక్రవారం ఉదయం ఈశ్వరి మృతి చెంది ఉండడంతో పరిశ్రమ మేనేజర్ వీరేష్ పోలీసులకు తెలియజేశారు, విషయం తెలుసుకున్న రామాయణం పరిస్తే వెంకటరాజా గౌడ్, చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి సంఘటన చేరుకొని పంచనామ నిర్వహించారు, ఈశ్వరి మెడకు గాయాలవడంతో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు, మృతురాలి భర్త నాగార్జునను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు, మృతురాలికి 15 సంవత్సరాలలో ఇద్దరు పిల్లలు ఉన్నారు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ఏరియా ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు...



**కోదాడ అక్టోబర్ 03 (మన వార్త ప్రతినిధి)** మాజీ మంత్రి దామోదర్ రెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దామోదర్ రెడ్డి మృతి పట్ల నివాళులు అర్పిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేసిన సేవలను స్మరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పారా సీతయ్య, ఎర్నెని బాబు, గంధం యాదగిరి,బాల్ రెడ్డి, పాలూరి సత్యనారాయణ, పిడతల శ్రీను, అలీ భాయ్, బాగ్దాద్, భాజాన్, ముస్తఫా, సూర్యనారాయణ, పాండు, పుల్లయ్య, ప్రసాద్, షఫీ, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

# రాత్రి 10 దాటినా మద్యం అమ్మకాలు మామూలే...

**-ఈ మధ్యన దుకాణానికి సమయపాలన లేదా...**
**-అన్నీ తెలిసిన అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పై ప్రజల ఆగ్రహం...**
**-ఎవరికి చెప్పినా భయపడేది లేదు ఏం చేసుకుంటారో చేసుకోండి మద్యం దుకాణదారుడి దురుసు ప్రవర్తన...**




**నార్సింగి అక్టోబర్ 3( మన వార్త ప్రతినిధి )** నార్సింగి మండల కేంద్రంలోని మద్యం దుకాణ దారులు ప్రభుత్వ నిబంధనలు తుంగ లో తొక్కి ఇష్టా రీతిన వ్యవహరించడం తో పేదల జేబులకు చిల్లు పడుతుంది. కూలీలు చేస్తూ, కాయా కష్టం చేస్తూ సంపాదించిన డబ్బులు మద్యం దుకాణదారులు దోచుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గం నుంచి రాత్రి 10 గం వరకు అమ్మకాలు జరపాల్సి ఉన్నా, తమకు అడిగే వారు ఎవరు అంటూ ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారు. నార్సింగి పట్టణ కేంద్రం లోని కనకదుర్గ వైన్స్ యాజమాన్యం చెప్పిందే మాట, ఆడిందే ఆటగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 9 గం నుంచే మద్యాన్ని అక్రమంగా అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. క్వార్టర్ మందు నిర్ణీత ధర కంటే రూ. 40 నుంచి రూ.50 ఎక్కువగా అమ్ముతూ గరిబోల్ల జేబు లను గుల్ల చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాత్రి పది గంటలకే మద్యం దుకాణం మూయ వలసి ఉండగా, ఈ నెల 2 గురువారం న గాంధీ జయంతి తో పాటు దసరా పండుగ రావడం తో 1 న బుధవారం రాత్రి సుమారు 11:00 గం వరకు దుకాణం తెరిచి అమ్మకాలు కొనసాగించారు. సమయం దాటినా దుకాణం తెరిచి ఉంచడం, మద్యం అమ్మకాలు సాగిస్తుండడం పట్ల పలువురు ప్రశ్నించగా, దుకాణ దారుడు "మా ఇష్టం, మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ దురుసుగా ప్రవర్తించాడు . సమయం మించినా అమ్మకాలు కొనసాగిస్తుండడం, రోజు ఉదయం నిర్ణీత సమయానికన్నా ముందే అమ్మకాలు మొదలుపెట్టడం, ఇష్టా రీతిన ధర వసూలు చేయడం పట్ల పలువురు మండి పడుతున్నారు. ఈ తతంగం అంతా దాదాపు రోజూ జరుగుతున్నా సంభందిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ తతంగం అంతా ఎక్సైజ్, పోలీసు అధికారులకు తెలిసినా,పట్టించుకోక పోవడానికి మామూళ్లు కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, సంభందిత శాఖల ఉన్నత అధికారులు స్పందించి, కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కనక దుర్గా వైన్స్ వ్యవహారం పై రామాయంపేట ఎక్సైజ్ సీఐ నరేందర్ ను ఫోన్ లో వివరణ ఎందుకు ప్రయత్నించగా ఫోన్లో ఆయన స్పందించలేదు పలుమార్లు ఫోన్ చేసినా ఆయన లిఫ్ట్ చేయలేదు,

## క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**నడిగూడెం అక్టోబర్ 03(మన వార్త ప్రతినిధి)** ప్రతి ఒక్కరిలో అంతర్లీనంగా దాగి ఉండే ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, అలాంటప్పుడే వారు క్రీడల్లో రాణించగలుగుతారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మానవ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు తెలుగు రాష్ట్రాల క్రికెట్ పోటీల విజేతలైన జట్లకు బహుమతులను అందజేసి మాట్లాడారు..క్రీడా పోటీలు క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు వ్యక్తుల మధ్య అనుబంధాన్ని పెంచుతాయన్నారు..ప్రధమ బహుమతిగా మండల పరిధిలోని ఈకే పేట తండా 30 వేల రూపాయలు, ద్వితీయ బహుమతి మండల కేంద్రానికి చెందిన లిటిల్ స్టార్ 25వేల రూపాయలు, తృతీయ బహుమతి జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ పొనుగోడు 15000 రూపాయల నగదును గెలుచుకున్నారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పందిటి కాంత్ కుమార్,నిర్వాహకులు సుదీప్,శ్యామ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు..

## అమ్మవారి దయ అందరిపై ఉండాలి:ఏడవల్లి కృష్ణ



**-జయమ్మ కాలనీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 3 (మన వార్త ప్రతినిధి)**

పాల్వంచ అక్టోబర్ 3( ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ జయమ్మ కాలనీ నందు కొలువుతీరిన అమ్మవారి నవరాత్రులలో భాగంగా ఏర్పాట్ చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ. ఈ సందర్భంగా ఏడవల్లి మాట్లాడుతూ అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని అందరి కుటుంబంలో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏడవల్లి అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు కమిటీ సభ్యులు ఏడవల్లి కృష్ణ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, సింధు తపస్వి,సుమన్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారు



**కోదాడ అక్టోబర్ 03(మన వార్త ప్రతినిధి)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని,మోసకారి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, ఐకమత్యంతో కలిసికట్టుగా పనిచేస్తే విజయం సాధించడం తథ్యం అని.. కోదాడ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఇంఛార్జ్ బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ కోదాడ పట్టణ అధ్యక్షుడు షేక్ నయీమ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య నాయకుల కార్యకర్తల అత్యవసర సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరయిన ఆయన మాట్లాడారు..కేసీఆర్ సంక్షేమ పథకాలను,రేవంత్ అమలుగాని హామీలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి,కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు విసుగు చెందారని ఆయన అన్నారు.ఈ సమావేశంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దసరా సందర్భంగా ప్రత్యేక పూజలు...



**జమ్మికుంట, అక్టోబర్ 03( మన వార్త ప్రతినిధి):**
దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు, శమీ పూజ చేశారు.అదేవిధంగా పట్టణ పోలీస్ స్టేషన్ లో సీఐ రామకృష్ణ అధ్వర్యంలో ఆయుధ పూజ చేశారు.ఆత్మీయులు,స్నేహితులు,బంధువులు జమ్మి (శమీ) ఆకు ను ఇచ్చి పుచ్చుకొని అలాయ్ బలాయి తీసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పట్టణం తోపాటు పల్లెల్లో దసరా పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

# వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం...



**వెంకటాపురం, అక్టోబర్ 3(మన వార్త )** వెంకటాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశం ఇంచర్ల ఎం జె ఆర్ ఫంక్షన్ హాల్ లో మండల అధ్యక్షుడు చిన్నోజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పంచాయతీరాజ్ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు శ్రీమతి ధనసరి సీతక్క మాట్లాడుతూ కార్యకర్తలు అందరూ సమన్వయంతోటి పనిచేయాలని అలాగే రాబోయే సర్పంచ్, ఎంపీటీసీ,జడ్పిటిసిల ఎలక్షన్స్ జరగబోతున్నందున మండలంలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలసి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు అశోక్ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి వైస్ చైర్మన్ సారంగం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రామ్ రెడ్డి బైరెడ్డి భగవాన్ రెడ్డి బండి శ్రీను బొమ్మ కంతి రమేష్ మరియు యూత్ నాయకులు కట్టెకోళ్ల వెంకటేష్ భాష వైన పోషాలు కొండ తిరుపతి బానోత్ భాస్కర్ పోల్ సాని భీమారావు దొంతర బోయిన కుమారస్వామి రంగి శెట్టి రవి కడిగిండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


# చిల్కానగర్ లో ఘనంగా దసరా ఉత్సవాలు



**-అంబరానంటిన దసరా సంబురలు...**

**ఉప్పల్, మన వార్త, అక్టోబర్ 03** చిల్కానగర్ దసరా ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు గోనె శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా దసరా సంబరాలు జరిపారు. చిల్కానగర్ చౌరస్తాలో రావణ సంహారం మేళా నిర్వహించారు.గోనె శ్రీకాంత్ మాట్లాడుతూ దసరా ఉత్సవ సమితి స్థాపించి పది సంవత్సరాలు పూర్తి అవుతుందిని అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి సంవత్సరం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేస్తున్నా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. భారీ సంఖ్యలో పాల్గొన్నా ప్రజలు శ్రీరాముడి ఊరేగింపు, జమ్మి పూజ, ఆడపడుచుల ఆటపాటల మధ్యలో రంగు రంగుల బాణాసంచా వెలుగులతో ఎంతో ఘనంగా దసరా ఉత్సవాలు జరిగాయి. కార్యక్రమాన్నికి ముఖ్య అతిథిగా చిల్కానగర్ కాంటెస్టడ్ కార్పొరేటర్ గోనె శైలజ పాల్గొనీ చిల్కానగర్ డివిజన్ ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేసి రావణ సంహారం చేశారు. కార్యక్రమం అసాంతం చూపరులను కన్నుతిపకుండా నడిచింది. చిల్కానగర్ వివేకానంద చౌరస్తా మొత్తం జనసంద్రంగా మారింది. స్థానిక పెద్దలు, యువకులు మాట్లాడుతూ గోనె శ్రీకాంత్ ప్రతి సంవత్సరం దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ ప్రజలందరినీ ఒకచోట చేసి అందరం కలిసికట్టుగా సంఘటితంగా ఉండాలని ఉత్సవాల ప్రాముఖ్యతను మన సంస్కృతికి, సాంప్రదాయాలను ఉట్టిపడేలా ధర్మం యొక్క గొప్పతనం గురించి గోనె శ్రీకాంత్ తెలియజేస్తున్నారని ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ... ప్రజాసమస్యలపై పోరాడుతూ తన వంతుగా పేద ప్రజలకు అండగా సహాసహాకారలు అందిస్తూ.. ఎల్లప్పుడూ ప్రజల మధ్యలో ఉంటూ చిల్కానగర్ అభివృద్ధి కోసం ప్రజల పక్షాన గోనె శ్రీకాంత్ పోరాడుతున్నారని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గోనె అంజయ్య ముదిరాజ్, బూరుగుల రమేష్ గౌడ్, దాసరి కృష్ణ, అంబటి జగదీష్ ముదిరాజ్, కొంపల్లి బాలరాజు ముదిరాజ్ , గంగిరెడ్డి గోపాల్ రెడ్డి, ముక్కాలు రామకృష్ణ, చాతరాసి సిద్ధిరాజు, ఆడెపు అంజయ్య, కొంపల్లి రవీందర్, దాసరి సిద్ధయ్య, జిన్నా లక్ష్మి నారాయణ, పైడిపాల సాయిలు, రామచంద్రర్, పారుపాటి రాంరెడ్డి, కావాలి నర్సింహ్మా, గుర్రాల మల్లేష్, బొమ్మ రమేష్, సిక్కరి కృష్ణ ముదిరాజ్, అశోక్ చారి, తన్నీరు కొండల్ రావు, కంచర్ల అరవింద్ రెడ్డి, సంఘీ స్వామి యాదవ్, ఎక్కలదేవి నర్సింహ్మాలు, గుర్రాల భీమ్మయ్య, తౌటి కృష్ణ ముదిరాజ్, కుమ్మరి దశరథ, శ్రీనివాస్ యాదవ్, కేశవులు, నలవేలి రఘు(శేఖర్), చెక్క శ్రీను, మహేందర్, రాజు, జైదు రమేష్ మాధవేని మమత, దొంతి ప్రభావతి గ్రామ ప్రజలు, భారీ ఎత్తున పాల్గొనీ విజయవంతం చేశారు.

## రెండు గ్రూప్ 1, రెండు గ్రూప్ 2 ఉద్యోగాలు సాధించిన వే టు సక్సెస్ రీడింగ్ రూమ్ విద్యార్థులు




**సిద్దిపేట జిల్లా అక్టోబర్ 03 మన వార్త ప్రతినిధి**
మన సిద్దిపేట హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉన్న వే టు సక్సెస్ రీడింగ్ రూమ్ లైబ్రరీలో చదువుకొని గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలలో విజయం సాధించిన వేద ప్రకాష్, నవీన్ , రాజు లైబ్రరీ డైరెక్టర్ జితేందర్ ఘనంగా సన్మానించడం జరిగింది, అనంతరం విజేతలు నిరుద్యోగులకు విలువైన సలహాలు సూచనలు చేస్తూ మోటివేట్ చేశారు. నిరుద్యోగులైన యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత జీవితంపై ఒక లక్ష్యం పెట్టుకుని ముందుకు సాగితే విజయం సాధించడం తద్యమన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియాకు, సెల్ఫోన్ కు దూరం ఉండడం చాలా ముఖ్యం.అని అన్నారు

# ఎర్రై పారిన మద్యం...




-బెల్టు షాపులలో జోరుగా లిక్కర్ అమ్మకాలు...
-బెల్ట్ షాపులకు వైన్స్ యజమానులు ఆటోల ద్వారా సరఫరా...
-ఎక్సైజ్ అనుసంధానంతో బెల్ట్ షాపుల నిర్వహణ...

**జమ్మికుంట, అక్టోబర్ 03( మన వార్త ప్రతినిధి):** పండగలు ఏవైనా దసరా అంటేనే జోష్ కనబడుతుంది.దసరా వచ్చిందంటే చుక్కా,ముక్కా కావాల్సిందే. కానీ ఈ సంవత్సరం దసరా ,గాంధీ జయంతి ఒకే రోజూ రావడం విశేషం.గాంధీ జయంతి సందర్భంగా మద్యం దుకాణాలు, బార్లు ,రెస్టారెంట్లు ప్రభుత్వం బంద్ ప్రకటిస్తది.పండగ పూట మద్యం దుకాణాలు బంద్ కావడంతో మందు బాబులకు కొంచెం కొంచెం వెల్తి అనిపించినా బెల్టు షాపులలో మద్యం ఏరై పారింది. ఎక్సైజ్ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించడంతో పట్టణం,పల్లెలలో బెల్టు షాపులు మత్తులో జోగాయి. బెల్ట్ షాపులు ప్రైవేటు వ్యాపారులు దసరా రోజు అక్రమంగా మద్యం అమ్మకాలు జోరుగా




కొనసాగించారు. గాంధీ జయంతి కావడం దసరా రోజు వైన్స్ లు బంధు ఉండడం ఈ అవకాశాన్ని చేసుకుని వైన్స్ లు, బార్ యజమానులు, బ్లాక్ దందాకు తెర లేపారు. వైన్స్ లను మించి బెల్ట్ షాపులలో అమ్మకాలు జరిగాయి. బెల్ట్ షాపులలో జోరుగా మద్యం అమ్మకాలు జరుగుతున్నా ఎక్సైజ్ అధికారులు పట్టించుకోలేదని విమర్శలు వస్తున్నాయి. బెల్ట్ షాపుల తో వైన్స్ ల యజమానులు కుమ్మక్కై ముందురోజే మద్యాన్ని సరఫరా చేసినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎక్సైజ్ అధికారులకు పండగ మామూలు ముట్టడం, సంబంధిత ఎక్సైజ్ శాఖ అనుసంధానంలో బెల్టు దుకాణాల నిర్వహణకు ప్రోత్సహం ఉందని అందుకే బెల్టు షాపులలో జోరుగా లిక్కర్ అమ్మకాలు జరిగాయని,అందుకే వాటిపై దృష్టి పెట్టలేదని పలువురు చర్చించుకుంటున్నారు.ఇది అవకాశంగా తీసుకొని అధిక ధరలకు మద్యం అమ్మకాలు జరిగాయి. పట్టణం,గ్రామాలలో అనేకమంది పేరుకే కిరాణా దుకాణాలు నిర్వహిస్తూ లోపల మాత్రం మద్య%శీ% వ్యాపారం చేస్తున్నారు. వైన్ షాపులో యజమానులు ఆటోల ద్వారా మద్యం సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.నిరోధించాల్సిన సంబంధిత శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# తిరుపతికి బాంబు బెదిరింపు కాల్స్



- తిరుపతిలో పేలుళ్లు జరుపుతామంటూ ఈమెయిల్...
- అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం...
- రంగంలోకి దిగిన బాంబ్, డాగ్ స్క్వాడ్ బృందాలు...
- ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభ్యం కాలేదని వెల్లడి...
- భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకుంటున్న పోలీసులు...

తమిళనాడులో ప్రముఖులకు వచ్చిన బాంబు బెదిరింపుల సెగ తిరుపతిని తాకింది. చెన్నైలో ముఖ్యమంత్రి స్టాలిన్, నటి త్రిష ఇళ్లకు బెదిరింపు కాల్స్ రాగా... తిరుపతిలోనూ పేలుళ్లకు పాల్పడతామంటూ బెదిరింపు ఈమెయిల్ వచ్చింది. ఈ నేపథ్యంలో, తిరుపతి పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందు జాగ్రత్త చర్యగా నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ పరిణామం నగరంలో కాస్త ఉత్కంఠకు దారితీసింది. పోలీసు ప్రత్యేక బృందాలు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి తిరుపతి రైల్వే స్టేషన్, లింకు బస్ స్టాండ్, విష్ణునివాసం యాత్రికుల వసతి సముదాయం వంటి ఆరు కీలక ప్రాంతాల్లో సుమారు రెండు గంటల పాటు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. పోలీసులు రెండు బృందాలుగా విడిపోయి ప్రతి అంగుళాన్ని జల్లెడ పట్టారు. ప్రయాణికుల లగేజీని, అనుమానాస్పదంగా ఉన్న వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి ప్రమాదకరమైన వస్తువులు గానీ, అనుమానాస్పద కార్యకలాపాలు గానీ గుర్తించలేదని పోలీసు వర్గాలు వెల్లడించాయి. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, నగరంలో భద్రతా ఏర్పాట్లను మరింత పటిష్టం చేశామని అధికారులు తెలిపారు. శ్రీవారి దర్శనానికి దేశం నలుమూలల నుంచి వచ్చే యాత్రికులకు పూర్తిస్థాయిలో భద్రత కల్పించేందుకు అన్ని చర్యలూ తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

# ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఖాతాల్లోకి రూ.15వేలు..



ఆటో, క్యాబ్ డ్రైవర్లకు రూ.15వేలు ఆర్థికసాయం అందించే పథకానికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రేపు శ్రీకారం చుట్టనున్నారు. విజయవాడ సింగ్ నగర్‌లోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో చంద్రబాబు ఈ పథకాన్ని ప్రారంభిస్తారు. ఆటో, క్యాబ్ డ్రైవర్ల ఖాతాలోకి రూ.15వేలను జమ చేస్తారు. ఈ మేరకు ఈ పథకం ప్రారంభానికి ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో కెబినెట్ భేటీ అయ్యింది. దాదాపు 20 అజెండా అంశాలపై చర్చించింది. ఈ సందర్భంగా ల్యాండ్ ఇన్సెంటివ్ ఫర్ టెక్నికల్ హబ్స్ (లిఫ్ట్) పాలసీ 2024-29 అనుబంధ ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. జలవనరుల శాఖకు సంబంధించి పలు పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కారవాన్ పర్యటకానికి, అమృత్ పథకం 2.0 పనులకు ఆమోదం తెలిపింది. అమరావతిలో వివిధ పనుల వేగవంతానికి స్పెషల్ పర్పస్ వెహికిల్ ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. కుష్టు వ్యాధి పదం తొలగించేందుకు చట్ట సవరణ చేయాలని నిర్ణయంతో పాటు, విద్యుత్ శాఖకు సంబంధించి పలు ప్రతిపాదనలకు , కార్మిక చట్టాల్లో పలు సవరణల ప్రతిపాదనలను ఆమోదించింది.

# భారీ వర్షాల మృతులకు ఎక్స్ గ్రేషియా


## ప్రకటించిన సీఎం చంద్రబాబు



- ఉత్తరాంధ్ర జిల్లాల్లో భారీ వర్షాలకు నలుగురు మృతి...
- సీఎం చంద్రబాబు ఉన్నత స్థాయి సమీక్ష ...
- మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున నష్టపరిహారం...
- ఒడిశా వర్షాలతో వంశధార నదికి భారీగా వరద ప్రవాహం...
- ప్రజల భద్రత విషయంలో నిర్లక్ష్యం వద్దని అధికారులకు సీఎం హెచ్చరిక...

ఉత్తరాంధ్ర జిల్లాలను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేశాయి. ఈ ప్రకృతి విపత్తు కారణంగా వేర్వేరు ఘటనల్లో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణమే ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. మృతుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున నష్టపరిహారం అందించాలని ఆదేశించారు. విశాఖపట్నం నగరంలోని కంచరపాలెంలో ఒకరు, శ్రీకాకుళం జిల్లా మందసలో ఇద్దరు, పార్వతీపురం మన్యం జిల్లా కురుపాంలో మరొకరు వర్షాల కారణంగా మృతి చెందినట్లు అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాల కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం ఉత్తరాంధ్రలో వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ, ఎగువన ఉన్న ఒడిశా రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా నదులకు వరద పోటెత్తుతోంది. వంశధార నదిలోకి 1.05 లక్షల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండగా, గొట్టా బ్యారేజీకి 1.89 లక్షల క్యూసెక్కులు, తోటపల్లి బ్యారేజీకి 44 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని శ్రీకాకుళం కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. వర్షాల వల్ల విరిగిపడిన చెట్లలో 90 శాతం వరకు తొలగించి, రహదారులను పునరుద్ధరించినట్లు చెప్పారు. అదేవిధంగా, ప్రభావిత జిల్లాల్లో 90 శాతం విద్యుత్ సరఫరాను తిరిగి అందుబాటులోకి తెచ్చినట్లు కలెక్టర్లు నివేదించారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, సహాయక చర్యల్లో ఎలాంటి అలసత్వం ప్రదర్శించవద్దని ముఖ్యమంత్రి అధికారులను గట్టిగా హెచ్చరించారు.

# తీరం దాటిన తీవ్ర వాయుగుండం..



– ఉత్తర కోస్తా జిల్లాలో భారీ వర్షాలు..!

అమరావతి : ఒడిశాలోని గోపాల్‌పూర్ వద్ద తీవ్ర వాయుగుండం తీరం దాటినట్లు విశాఖ వాతావరణ శాఖ వెల్లడించింది. వాయువ్య దిశగా కదిలి బలహీనపడుతున్నట్లు పేర్కొంది. తీరం దాటినా తీవ్ర వాయుగుండం ప్రభావం కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలో తీరం వెంబడి 55 నుంచి 75 కి.మీ గరిష్ట వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించారు. తీవ్ర వాయుగుండం నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉత్తర కోస్తా జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. మరోవైపు ఒడిశాలో కురిసిన భారీ వర్షాలకు శ్రీకాకుళం జిల్లాలో వరద ఉధృతి పెరిగింది. అటు నుంచి వచ్చిన వరద వంశధార, నాగావళి, బహుదా, మహేంద్ర తనయ నదుల్లో వచ్చి చేరుతోంది. దీంతో హిర మండలం గొట్టా బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. వంశధార నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. నారాయణపురం ఆనకట్ట వద్ద నాగావళి నదిలో వరద ప్రవాహం పెరుగుతుంది.

# వరద పరిస్థితులపై హోంమంత్రి అనిత ఆరా



అమరావతి : భారీ వర్షాలతో నాగావళి, వంశధార నదులు ఉప్పొంగిన నేపథ్యంలో శ్రీకాకుళం, మన్యం, విజయనగరం కలెక్టర్లు, ఎస్పీలతో హోంమంత్రి వంగలపూడి అనిత ఈరోజు (శుక్రవారం) సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత వరద పరిస్థితులపై ఆరా తీశారు. జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ 24/7 అలెర్ట్‌గా ఉండాలని ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని... ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. వరద సహాయక చర్యలకు ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీస్, ఫైర్ సిబ్బంది వెంటనే స్పందించాలన్నారు. వంశధార, నాగావళి నది లోతట్టు ప్రాంత ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరిక మెసేజ్లు పంపాలని ఆదేశించారు. విపత్తుల సమాచారం, సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 సంప్రదించాలన్నారు. విపత్తుల సంస్థ హెచ్చరిక సందేశం వచ్చినప్పుడు ప్రజలు సురక్షితమైన భవనాల్లో ఉండాలని హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి అనిత సూచనలు చేశారు. మరోవైపు వంశధార నది పరివాహక ప్రాంతంలో దిగువున ఉన్న గ్రామ ప్రజలకు మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ప్రకటించారు. వంశధార నదికి గొట్ట బ్యారేజ్ వద్ద దిగువకు 1,04,891 క్యూసెక్కుల నీరు వస్తుందన్నారు. లోతట్టు ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు సమాచారం తెలియజేయాలని కలెక్టర్ స్వప్నిల్ ఆదేశించారు.

# క్యారెట్ ఎక్కువ తీసుకుంటే నష్టాలివే?



క్యారెట్‌లు ఎక్కువ తిన్నా కూడా ఆరోగ్యానికి అంత మంచిది కాదు. ఎందుకంటే కొన్ని సహజ చక్కెరలు ఉంటాయి. స్వచ్ఛమైన క్యారెట్ రసంలో చక్కెర తక్కువగా ఉంటుంది. కానీ ప్రాసెస్ చేసిన రసాలలో తరచుగా సువాసన కోసం జోడించిన చక్కెరలు ఉంటాయి. దీనివల్ల మధుమేహ వ్యాధిగ్రస్తులకు సమస్యలు తలెత్తుతాయి. అలాగే, చిన్న పిల్లలకు క్యారెట్ ఎక్కువగా పెట్టడం సురక్షితం కాదు, అందువల్ల చాలా తక్కువ పరిమాణంలో మాత్రమే పిల్లలకు అందివ్వాలి. అలాగే జ్యూస్ చేసేటప్పుడు ఇందులో అత్యంత పోషకమైన ఫైబర్ మొత్తాన్ని కోల్పోతాము. అందువల్ల, క్యారెట్లను జ్యూస్ చేసుకుని తాగడం, తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఒకేలా ఉండవు. అందుకే క్యారెట్ జ్యూస్ తాగే బదులు క్యారెట్ ను సలాడ్ గా లేదా పచ్చిగానే తీసుకోవడం మంచిది. ప్రతి రోజూ క్యారెట్ తినడం అలవాటు చేసుకున్న వారిలో ఇరిటేషన్, నిద్రలేమి, నెర్వెస్ నెస్ మరియు వాటర్ బ్రాష్ వంటి నెగటివ్ ఎఫెక్ట్స్ ను ఎదుర్కొంటారు. క్యారెట్స్ ఎక్కువగా తినడం వల్ల క్యారెట్ లోని బీటా కెరోటిన్, కెరోటినాయిడ్స్ వల్ల చర్మ రంగులో మార్పు వస్తుంది. ఎల్లో కలర్ నుండి ఆరెంజ్ కలర్ లోకి మారుతుంది. అరచేతులు, ముఖం, చేతులు, పాదాల రంగులో మార్పు కనిపిస్తుంది. జ్యూస్ సెంటర్లలో విక్రయించే వారి వద్ద రుచి ప్రధాన అంశం కాబట్టి, కృత్రిమ రుచులను యాడ్ చేస్తుంటారు. ఇది క్యారెట్ జ్యూస్ ప్రయోజనాన్ని తగ్గిస్తుంది. అంతేకాదు.. అన్‌పాశ్చరైజ్డ్ జ్యూస్‌లలో చిన్నపిల్లలకు, గర్భిణీలకు లేదా రోగనిరోధక శక్తి లేనివారికి హాని కలిగించే బ్యాక్టీరియా ఉండవచ్చు. క్యారెట్ జ్యూస్‌ని ప్రాసెస్ చేయడానికి కొన్ని రసాయనాలు వాడుతుంటారు. అలాంటివి ఆరోగ్యకరమైన జ్యూస్ ప్రయోజనాన్ని దెబ్బతీస్తాయి.

# ఏ వైపు తిరిగి పడుకోవడం మంచిది



నిద్ర ఆరోగ్యానికి చాలా మంచిది. మానవ శరీరంలో నిద్ర అనేది కీలక పాత్ర పోషిస్తుంది. ఒక వ్యక్తి తప్పనిసరిగా ఏడు నుంచి ఎనిమిది గంటలు నిద్రపోవాలి అంటారు వైద్యులు. అయితే కొంత మంది తమ వర్క్ బిజీ లైఫ్‌లో సరిగా నిద్రపోవడం లేదు. మరికొంత మంది మానసికంగా ఇబ్బందులు ఎదుర్కోవడం వలన నిద్రపోవడం లేదు. ఇంకొంత మంది స్మార్ట్ ఫోన్‌కు బానిసై నిద్రకు భంగం కలిగిస్తున్నారు. కానీ సరైన సమయంలో నిద్రపోవడం ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే కొంత మందికి పడుకున్నాక అస్సలే నిద్ర పట్టదు. ఏ వైపు తిరిగి పడుకోవాలో కూడా తెలియదు. కాగా, దాని గురించే ఇప్పుడు తెలుసుకుందాం. ఏ వైపు తిరిగి పడుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుంది. అలాగే త్వరగా నిద్రపడుతుంది. ఎడమవైపు తిరిగి పడుకోవడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి అంటున్నారు వైద్యులు. ఎడమవైపు తిరిగి పడుకోవడం వలన జీర్ణక్రియ బాగుంటుందంట. ఎడమవైపు నిద్రిస్తున్నప్పుడు మీ కడుపు, ప్యాంక్రియాస్ యొక్క స్థానం మెరుగైన డ్రైనేజీని అనుమతిస్తుంది. ఇది యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే ప్రస్తుతం చాలా మంది మహిళలు సంతానలేమి సమస్యలతో బాధపడుతున్నారు. అలాంటి వారు ఎడమ వైపు తిరిగి పడుకోవడం చాలా మంచిదంట. అంతే కాకుండే వెన్ను నొప్పితో బాధపడేవారు ఎడమవైపు తిరిగి పడుకోవడం మరీ మంచిదంట. ఇలా ఎడమవైపు తిరిగి పడుకోవడం వలన గుండె పనితీరు కూడా బాగుంటుంది అంటున్నారు నిపుణులు. మీ ఎడమ వైపున పడుకోవడం వల్ల మీ గుండె పై ఒత్తిడి తగ్గుతుంది. దీంతో రక్త ప్రసరణను మెరుగుపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఎందుకంటే గుండె మీ శరీరానికి ఎడమవైపు ఉంటుంది, కాబట్టి మీ ఎడమ వైపున నిద్రపోవడం వల్ల రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# చూడడానికి చిన్న కాయ అయినా..



**పోషకాలలో మాత్రం మిన్న..!**

సీజన్ లతో సంబంధం లేకుండా ప్రతి సీజన్‌లోనూ దొరికే కూరగాయల్లో దొండకాయ ఒకటి. దొండకాయను రకరకాల కూరలు ఉపయోగిస్తుంటారు. కానీ కొందరు మాత్రం దొండకాయను తినడానికి అస్సలు ఇష్టపడరు. కానీ దొండకాయలని సుగుణాలు తెలిస్తే అసలు అలా చేయలేరు. ఎందుకంటే మరెన్నో అనారోగ్య సమస్యలను సైతం దూరం చేస్తుంది. అస్సలు దొండకాయ తింటే ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చో ఇప్పుడు మనము తెలుసుకుందాం పదండీ.. ఈ మధ్యకాలంలో ప్రతి పదిమందిలోనూ ఆరు మంది డయాబెటిస్తో బాధపడుతూ ఉన్నారు అలాంటి వారు దొండకాయ తింటే చాలా మంచిదని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఎందుకంటే, రక్తంలోని గ్లూకోజ్ లెవెల్స్ ని తగ్గించడంలో దొండకాయ అద్భుతంగా పనిచేస్తుంది. వీరు వారానికి రెండు సార్లనా దొండకాయను వారి ఆహారంలో చేసుకోవడం ఉత్తమం. ఇలా తరచూ దొండకాయలు తీసుకోవడం వల్ల ఇందులో అధికంగా ఉన్న క్యాల్షియమ్, మెగ్నీషియమ్ వంటి పోషకాలు పుష్కళంగా అంది, ఎముకలు, దంతాలు దృఢంగా మారతాయి. మరియు ఇందులో ఉన్న ఆంటీ బ్యాక్టీరియాల్ గుణాలు, విటమిన్ సి మన శరీరంలో రోగనిరోధకశక్తిని పెంచుతాయి. ఎందుకంటే మనం శరీరంలో రోగనిరోధక శక్తి ఉంటేనే కరోనా వైరస్ మరియు మామూలు సీజనల్ రోగాలకు దూరంగా ఉండవచ్చు. ఈ కాయలను ఫైబర్ కూడా అధికంగా లభిస్తుంది. కావున దొండకాయను తరుచూ తీసుకోవడంతో జీర్ణ సమస్యలు నయం అవ్వడంతో పాటు, మలబద్ధకం ,గ్యాస్, అజీర్తి వంటి సమస్యల నుంచి కూడా ఉపశమనం కలుగుతుంది. ఇందులో ఉండే అధిక పొటాషియం వల్ల రక్త ప్రసరణ సక్రమంగా జరిగి, గుండె ఆరోగ్యం మెరుగ్గా తయారవుతుంది. బరువు తగ్గాలనుకునే వారు ఇది మంచి ఆహారమని చెప్పవచ్చు. అదికాక శరీరంలో ఉన్న చెడు కొవ్వు కరుగుతుంది.


# సరిగా ఉడకని అన్నం తినడం



**ఎంత ప్రమాదకరమో తెలుసా?**

మన భారతదేశం అంటే వ్యవసాయ ఆధారిత దేశం. మన దేశంలో ఎక్కువగా వరి ఇంకా గోధుమ పండిస్తారు. ఇందులో చాలామంది కూడా అన్నం ఆహారంగా తీసుకుంటారు. కొంతమంది రోజులో త్రీ టైమ్స్ అన్నమే తింటే మరికొందరు ఉదయం టిఫిన్, చేసి, మధ్యాహ్నం, రాత్రి రైస్ తింటుంటారు. ఇక అన్నం లో ఎక్కువ మొత్తంలో కార్బోహైడ్రేట్స్ అనేవి ఉంటాయి. ఇక ఇవి శరీరానికి కావల్సిన శక్తిని బాగా అందిస్తాయి. అయితే అన్నం ఎవరయినా వండుకుంటారు. కొందరు గ్యాస్, కుక్కర్లో వంట చేసుకుంటే మరికొందరు పొయ్యి మీద వంట చేసుకొని తింటారు. ఇక అన్నం తినడం ఆరోగ్యానికి మంచిదే అయినా కొన్ని విషయాల్లో జాగ్రత్తలు పాటించకపోతే ఇబ్బందులు తప్పవని హెచ్చరిస్తున్నారు ఆరోగ్య నిపుణులు అవి ఏంటో ఇప్పుడు తెల్సుకుందాం. ఇక ఈ రోజులో మనం తినే ఆహారాలు ఎక్కువగా అనేక రసాయనాలతో నిండి ఉంటున్నాయని అందరికి తెలుసు. మన జీవనశైలిలో మనకు తెలియకుండానే ఈ హానికరమైన రసాయనాలను మనం తీసుకుంటున్నాం. అయితే ఫ్యూచర్ లో ఇది చాలా ప్రమాదాన్ని కలిగిస్తుందంటున్నారు వైద్యులు. ముఖ్యంగా మనం వండుకునే బియ్యం సరిగ్గా ఉడకకపోతే చాలా ఇబ్బందులు తలెత్తుతాయంట. ఉడకకుండా తినడం వలన క్యాన్సర్ బారిన పడి, చనిపోయే ప్రమాదం ఉన్నదంట. అందువలన తప్పనిసరిగా, అన్నాన్ని తప్పనిసరిగా ఉడికించి తీసుకోవాలంటున్నారు నిపుణులు. అంతే కాకుండా బియ్యాన్ని నీటిలో నానబెట్టి తీసుకోవడం ఇంకా మంచిదంట. దీనివలన ఎలాంటి అనారోగ్య సమస్యలు దరిచేరవంట.

# పదే పదే పొత్తికడుపులో నొప్పి వస్తుందా..!




పొత్తికడుపులో నొప్పి అనేది చాలా సహజం. అయితే ఇది కొన్నిసార్లు కామన్‌గా ఉండొచ్చు, కానీ ఇది అధికమైతే మన జీవితాన్ని అనేక సమస్యల్లోకి నెట్టేసే అవకాశం ఉన్నదంటున్నారు వైద్యులు. పొత్తికడుపు నొప్పి అనేది అనేక రకాల సమస్యల వలన వస్తుందంట. అవి ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. 1. పొత్తి కడుపు నొప్పి అనేది క్యాన్సర్‌కు సంకేతం అంటున్నారు వైద్యులు. కొన్ని రకాల క్యాన్సర్స్ పొత్తికడుపులో నొప్పిని కలుగజేస్తాయంట. అందువలన ఈ నొప్పి అనేది పదే పదే రావడం, గంటల తరబడి నొప్పిగా ఉన్నట్లు అనిపిస్తే తప్పనిసరిగా వైద్యులను సంప్రదించాలంట. 2. అపెండిక్స్ అనేది కామన్ సమస్య. పెద్ద పేగులో ఉండే చిన్న సన్ని గొట్టం ఎర్రబడినప్పుడు ఈ సమస్య వస్తుంది. అయితే ఈ అపెండిక్స్ సమస్య ఉన్నప్పుడు కూడా పొత్తికడుపులో నొప్పి వస్తుందంట. 3. ప్రస్తుతం చాలా మంది యూత్, వృద్ధులను అధికంగా వేధిస్తున్న సమస్య మలబద్ధకం. ఈ సమస్య ఉన్నవారికి కూడా పొత్తి కడుపులో నొప్పి వస్తుందంట. 4. గ్యాస్ , అసిడిటీ సమస్యలకు పొత్తికడుపు నొప్పి కూడా కారణం కావచ్చునంట. గ్యాస్ట్రో ఎసోఫాగియల్ రిఫ్లక్స్ అని పిలిచే యాసిడ్ రిఫ్లక్స్, కడుపు ఆమ్లాలు మీ గొంతును, కడుపుతో కలిపే భాగంలోకి వచ్చినప్పుడు వస్తుంది. దీని కారణంగా ఛాతీ, గొంతులో మంటగా అనిపిస్తుంది. 5. అలాగే కొంత మంది మహిళల్లో గర్భాశయ సమస్యలు, నీటి బుడగలు లాంటివి ఉండటం, పీసీఓడీ లాంటి సమస్యలు ఉన్నవారిలో కూడా పొత్తికడుపులో నొప్పివస్తుందంట.

## మంచి విజయం అందుకున్న
# కాంతార 2




రిషబ్ శెట్టి స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'కాంతార చాప్టర్ 1' సినిమా గాంధీ జయంతి (అక్టోబర్ 2) సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా విడుదలై అంచనాలకు తగ్గట్టుగానే బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. హొంబలే ఫిల్మ్స్‌పై విజయ్ కిరంగదూర్ నిర్మించిన ఈ భారీ బడ్జెట్ చిత్రం, గతంలో వచ్చిన 'కాంతారకి ప్రీక్వెల్‌గా రూపొందింది. కాంతార చిత్రం సెన్సేషన్ క్రియేట్ చేయడంతో ప్రీక్వెల్ కూడా ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో స్పెషల్ క్రేజ్ సంపాదించుకుంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 'కాంతార చాప్టర్ 1' వరల్డ్ వైడ్‌గా దాదాపు 440 కోట్ల ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొనడంతో, తెలుగు థియేట్రికల్ రైట్స్ నైజాం: ?40 కోట్లు, ఆంధ్ర: ?45 కోట్లు, సీడెడ్: 15 కోట్లు బిజినెస్ జరిగినట్టు సమాచారం. ఈ ప్రీ రిలీజ్ బిజినెస్ ఆధారంగా, తెలుగు రాష్ట్రాల్లో బ్రేక్ ఈవెన్ టార్గెట్ ?101 కోట్ల షేర్ లేదా ?202 కోట్ల గ్రాస్ అని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సినిమాకు వరల్డ్ వైడ్‌గా పెయిడ్ ప్రీమియర్స్ ద్వారా ?43.87 కోట్ల వసూళ్లు వచ్చాయి. ఇక మూవీ తొలి రోజు కలెక్షన్ల విషయానికి వస్తే.. హిందీ: ?22 కోట్లు, కర్ణాటక: ?15 కోట్లు, తమిళం మలయాళం: ?6 కోట్లు, ఓవర్సీస్: ?10 కోట్లు.. మొత్తంగా డే1 గ్రాస్: దాదాపు ?90 కోట్లు (అంచనా) . తెలుగులో కాంతారకు మంచి ఆదరణ లభించింది. పెయిడ్ ప్రీమియర్స్‌తో కలిపి ఆంధ్ర నైజాంలలో ?12 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ వచ్చాయి. వీకెండ్‌లో ఇంకా ఎక్కువ వసూళ్లు నమోదయ్యే అవకాశం ఈ చిత్రంలో రిషబ్ శెట్టికి జోడీగా రుక్మిణి వసంత్ నటించగా, జయరామ్, గుల్షన్ దేవయ్య, ప్రమోద్ శెట్టి తదితరులు కీలక పాత్రలు పోషించారు. అజనీష్ లోకనాథ్ సంగీతం అందించారు. ఓవర్సీస్‌లో కూడా కాంతార చాప్టర్ 1 చిత్రం సరికొత్త రికార్డులు సృష్టించింది. నార్త్ అమెరికాలో ప్రీమియర్స్‌తో కలిపి 750 (భారత కరెన్సీలో 6 కోట్ల రూపాయలు) రాబట్టినట్టు సమాచారం.. ఇక న్యూజిలాండ్, యూకే, యూరప్, ఆస్ట్రేలియా, గల్ఫ్, మిడిల్ ఈస్ట్ తదితర దేశాలో కాంతార చాప్టర్ 1కు 3 కోట్ల రూపాయల కలెక్షన్స్ వచ్చినట్లుగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. మొత్తంగా కాంతారకు ఓవర్సీస్‌లో తొలి రోజు 10 కోట్ల రూపాయల గ్రాస్ వచ్చిందని అంటున్నారు..

## ఢిల్లీలో ఆర్చరీ లీగ్-2025 ప్రారంభించిన రామ్ చరణ్




ఢిల్లీ, : హీరో రామ్ చరణ్ ఢిల్లీలో ఆర్చరీ ప్రీమియర్ లీగ్-2025ని ప్రారంభించారు. ఆర్చరీ క్రీడను ఒక 'ఐకానిక్ స్పోర్ట్'గా చెప్పిన చరణ్.. ఈ లీగ్ భారతదేశంలో మొట్టమొదటి ఆర్చరీ ఫ్రాంచైజీ టోర్నమెంట్‌గా నిలుస్తుందన్నారు. ఆర్చరీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటు చేసిన ఈ ఆర్చరీ ప్రీమియర్ లీగ్ 2025ని ప్రారంభించడం సంతోషకరమని చరణ్ అన్నారు. ఢిల్లీలోని యమునా స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన ఈ ప్రారంభ వేడుకలో 48 మంది ఆర్చర్లు (36 మంది భారతీయులు, 12 మంది విదేశీయులు) ఆరు ఫ్రాంచైజీల్లో పోటీ పడుతున్నారు. ఇది రికర్వ్ అండ్ కాంపౌండ్ ఆర్చర్లు ఫ్లడ్‌లైట్స్ కింద పోటీపడే ప్రత్యేక ఫార్మాట్‌ను భారత్ కు పరిచయం చేస్తుంది. ఈ లీగ్ కు బ్రాండ్ అంబాసిడర్ కూడా అయిన రామ్ చరణ్, ఆర్చరీని 'ఐకానిక్ స్పోర్ట్' అన్నారు. 'ఇది మన చరిత్ర, సంస్కృతిలో భాగం. రామాయణం, మహాభారతంలో ఆర్చరీ ఉంది. నేను %===% సినిమాలో ఆర్చర్ పాత్ర చేశాను. ఈ క్రీడతో మన సంబంధం ముడిపడిఉంది' అని చెప్పారు. భారతీయ క్రీడా ప్రియులు ఈ ఐకానిక్ స్పోర్ట్‌ను ప్రోత్సహించాలని, లీగ్‌ను ఐకానిక్‌గా మార్చాలని రామ్ చరణ్ పిలుపునిచ్చారు. కాగా, ఈ ఆర్చరీ లీగ్ ద్వారా.. దేశంలో దాగి ఉన్న ప్రతిభకు అవకాశాలు వస్తాయని, అదే సమయంలో భారతీయ ఆర్చరీకి అంతర్జాతీయ ఎక్స్‌పోజర్ దక్కుతుందని %ూూూ×% అధ్యక్షుడు అర్జున్ ముండా తెలిపారు. 2028, 2032 ఒలింపిక్స్‌కు భారత క్రీడాకారుల్ని తయారు చేయడానికి కూడా ఈ లీగ్ సహకరిస్తుందని ఆయన చెప్పారు. ఈ పోటీలు అక్టోబర్ 2 నుంచి 12 వరకు జరుగుతాయి.

## హారర్ మూవీ లవర్స్‌కు సైతం వణుకు పుట్టించే వెబ్ సిరీస్




ఓటీటీలకు క్రైమ్, సస్పెన్స్ థ్రిల్లర్స్‌కు ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఉంది. తెలుగు, తమిళ్, కన్నడ, హిందీ, మలయాళం, ఇంగ్లీష్.. ఇలా అన్ని భాషల్లోనూ ఈ జానర్ సినిమాలు సూపర్ హిట్ అవుతున్నాయి. ఇప్పుడు మనం మాట్లాడుకోబోయేది కూడా ఒక హారర్ థ్రిల్లర్ సినిమానే. చాలా మంది సినీ లవర్స్ హారర్ సినిమాలు చూడటానికి ఎంతో ఇంట్రెస్ట్ చూపిస్తూ ఉంటారు. ఎంత భయంగా అనిపించినా కూడా కళ్లు మూసుకుంటూనే చూసేవారు చాలా మంది ఉంటారు. కానీ ఒంటరిగా చూడాలంటే మాత్రం భయమే.. ఓటీటీల్లోనూ హారర్ సినిమాలకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంటుంది. కేవలం తెలుగులో సినిమాలు మాత్రమే కాదు ఇతరభాషల హారర్ సినిమాలు చూడటానికి కూడా ప్రేక్షకులకు ఆసక్తి చూపిస్తున్నారు. దాంతో సినిమాలతో పాటు వెబ్ సిరీస్ లు కూడా తెరకెక్కి అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. కానీ ఇప్పుడు ఓటీటీలో దూసుకుపోతున్న ఈ వెబ్ సిరీస్ మాత్రం గుండెల్లో దడ పుట్టిస్తోంది. హారర్ మూవీ లవర్స్‌కు సైతం వణుకు పుట్టించే వెబ్ సిరీస్ ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. ఇంతకీ ఆ వెబ్ సిరీస్ ఏంటో తెలుసా.. ?అదే 1000 బేబీస్. మలయాళంలో నుంచి వచ్చిన ఈ న్యూ వెబ్ సిరీస్ హారర్ జానర్ కావడం విశేషం. ఇందులో సీనియర్ నటుడు రెహమాన్, నీనా గుప్తా ప్రధాన పాత్రలు పోషించగా.. సైకలాజికల్ క్రైమ్ థ్రిల్లర్ సిరీస్ గా దీనిని రూపొందించారు. మొదటి నుంచి ఫస్ట్ లుక్, ట్రైలర్, టీజర్ ఇలా అన్నింటిని క్యూరియాసిటిని కలిగిన ఈ వెబ్ సిరీస్.. గత ఏడాది అక్టోబర్ 18 నుంచి ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ డిస్నీ ప్లస్ హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ అవుతుంది. విడుదలైన ఒక్కరోజులోనే ట్రెండింగా లో టాప్ కు వచ్చేసింది. మలయాళంలో రూపొందించిన ఈ 1000 బేబీస్ వెబ్ సిరీస్ ప్రస్తుతం ఏడు భాషలలో అందుబాటులోకి వచ్చింది.మలయాళంతోపాటు తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మరాఠీ, బెంగాలీ భాషలలో స్ట్రీమింగ్ అవుతుంది. మొదటి రోజే పాజిటివ్ టాక్ రావడంతో ఈ సిరీస్ చూసేందుకు ఓటీటీ హారర్ మూవీ లవర్స్ ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పటివరకు ఈ సిరీస్ కు మంచి వ్యూస్ వస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి నజీమ్ కోయ దర్శకత్వం వహించగా.. సంజు శివమ్, జాయ్ మాథ్యూ, ఆదిల్ ఇబ్రహీం, అశ్విన్ కుమార్ కీలకపాత్రలు పోషించారు. ఆగస్ట్ సినిమా బ్యానర్ పై షాది నదేషన్ ఆర్య ఈ సిరీస్ నిర్మించారు. సస్పెన్స్ ట్విస్టులు, భయపెట్టించే విజువల్స్ తో ఈ సిరీస్ ఆద్యంతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని నెటిజన్స్ పోస్టులు పెడుతున్నారు. ఈ సిరీస్ కు మొదటి నుంచి పాజిటివ్ రివ్యూస్ రావడంతో వ్యూస్ పెరుగుతున్నాయి. మరీ ఈ సిరీస్ మీరు చూడాలనుకుంటే హాట్ స్టార్‌లో అందుబాటులో ఉంది.

# 21 నిమిషాల్లో 100 పరుగులు..



**-32 ఏళ్లుగా ఈ రికార్డును బీట్ చేసే ప్లేయర్ పుట్టలేదు మామ..**

క్రికెట్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి మాట్లాడినప్పుడు, చాలామంది తక్కువ బంతుల్లో వచ్చిన సెంచరీలను గుర్తు చేసుకుంటారు. కానీ, కేవలం 21 నిమిషాల్లోనే సెంచరీ సాధించిన రికార్డు ఏ ఆటగాడి పేరు మీద ఉందో చాలా తక్కువ మందికి తెలుసు. ఈ అద్భుతమైన ఘనత సాధించింది ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ చాపెల్. క్రికెట్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీల గురించి చర్చ వచ్చినప్పుడల్లా బంతుల ఆధారంగా సాధించిన సెంచరీలు మాత్రమే గుర్తుకు వస్తాయి. కానీ, టైం ఆధారంగా అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు ఇంగ్లాండ్ ఆల్‌రౌండర్ గ్లెన్ చాపెల్ పేరు మీద ఉంది. చాపెల్ 1993లో ఒక ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లో కేవలం 21 నిమిషాల్లోనే సెంచరీ బాది సంచలనం సృష్టించాడు. ఈ రికార్డు 32 సంవత్సరాల తర్వాత కూడా అజేయంగా నిలిచి ఉంది. లంకాషైర్ తరపున ఆడుతున్న చాపెల్ 1993 జూలై 15న గ్లామోర్గన్ పై ఈ అద్భుతాన్ని సాధించాడు.లంకాషైర్ రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేయడానికి దిగినప్పుడు, చాపెల్ ఓపెనర్‌గా క్రీజ్‌లోకి వచ్చాడు. క్రీజ్‌లోకి అడుగుపెట్టిన వెంటనే అతను బౌలర్లపై విరుచుకుపడ్డాడు. చాపెల్ కేవలం 21 నిమిషాల్లో, 27 బంతుల్లోనే సెంచరీని పూర్తి చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో అతని బ్యాట్ నుండి 10 ఫోర్లు, 9 సిక్సర్లు వచ్చాయి. సమయం పరంగా ఇది ఫస్ట్ క్లాస్ క్రికెట్ చరిత్రలో ఇప్పటివరకు నమోదైన అత్యంత వేగవంతమైన సెంచరీ. అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన టమ్ మూడీ పేరు మీద ఉండేది. మూడీ 1990లో వార్విక్‌షైర్ పై గ్లామోర్గన్ తరపున ఆడుతూ కేవలం 26 నిమిషాల్లో సెంచరీ చేశాడు. చాపెల్, మూడీ రికార్డును బద్దలు కొట్టి కొత్త చరిత్ర సృష్టించాడు. తొలి ఇన్నింగ్స్‌లో లంకాషైర్ 310 పరుగులు చేసింది. సమాధానంగా, గ్లామోర్గన్ 303 పరుగులకు తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో లంకాషైర్‌కు కేవలం 7 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. ఆ తర్వాత చాపెల్ ధనాధన్ ఇన్నింగ్స్‌తో లంకాషైర్ కేవలం 12 ఓవర్లలోనే 235 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. గ్లామోర్గన్‌కు 243 పరుగుల లక్ష్యం లభించింది, దీనిని వారు కేవలం 52.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి సాధించారు. చాపెల్ తుఫాన్ సెంచరీ జట్టును గెలిపించలేకపోయినప్పటికీ, క్రికెట్ చరిత్రలో ఈ ఇన్నింగ్స్ శాశ్వతంగానిలిచిపోయింది. గ్లెన్ చాపెల్ దేశీయ క్రికెట్ కెరీర్ అద్భుతంగా సాగింది. కానీ, అంతర్జాతీయ క్రికెట్‌లో అదృష్టం అతనితో లేదు. 2006లో అతను ఇంగ్లాండ్ తరపున వన్డే అరంగేట్రం చేశాడు, కానీ అదే మ్యాచ్‌లో గాయపడ్డాడు. కేవలం నాలుగు ఓవర్లు వేసిన తర్వాత అతన్ని మైదానం నుండి బయటకు తీసుకెళ్లారు, ఆ తర్వాత అతనికి మళ్లీ ఇంగ్లాండ్ జట్టు జెర్సీ ధరించే అవకాశం రాలేదు. 32 సంవత్సరాల తర్వాత కూడా చాపెల్ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది. నేటి వేగవంతమైన క్రికెట్, టీ20 యుగంలో కూడా ఇంత తక్కువ సమయంలో సెంచరీ సాధించిన ఆటగాడు మరెవరూ రాలేదు. అందుకే క్రికెట్ అభిమానులకు ఈ ఇన్నింగ్స్ ఒక లెజెండరీ కథ కంటే తక్కువ కాదు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,** Email:Mana vaartha tg. Daily@gmail.com